www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY



16

జగిత్యాల

సోమవారం | 21-8-2017



కొనసాగుతున్న ప్రాజెక్ట్ నిర్మాణ పనులు (ఫైల్)



మ్యాప్‌ను పరిశీలిస్తున్న జవహర్‌లాల్ నెహ్రూ (ఫైల్)

వరప్రదాయినికి అంకురార్పణ

- 1963లో పునాదిరాయి వేసిన జవహర్‌లాల్ నెహ్రూ
- 18 లక్షల ఎకరాలకు సాగునీటి లక్ష్యం
- ఏడేళ్లకు పూర్తయిన ప్రాజెక్ట్ నిర్మాణం
- 1978లో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌గా నామకరణం చేసిన అప్పటి సీఎం చెన్నారెడ్డి



ఉత్తర తెలంగాణ ప్రజల వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 1963 జూలై 26న అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ భూమిపూజ చేశారు. 1970లో ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి 1978 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు కాకతీయ కాలువద్వారా నీటిని అందించారు. ఇప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ తన ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. రెండు పంటలకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్ట్ ఒక్కోమారు ఒక్క పంటకు కూడా నీరందించలేని దుస్థితికి చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'పునర్జీవనం'తో ప్రాజెక్టు పూర్వ వైభవం సంతరించుకోనుంది.

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల 9

సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి



రైతులకు బేడీలు వేసినందుకే
కేసీఆర్‌కు అవార్డు

- బ్యాంకర్లతో సమావేశమయ్యేందుకు సీఎంకు తీరిక లేదు
- రుణమాఫీ బ్యాంకుల్లో జమకాక రైతుల ఇబ్బందులు
- అవార్డు తీసుకోవడం కాదు.. రైతులకు మద్దతు ధర కల్పించాలి
- ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభంగా మారిన బీమా పథకం
- సీఎల్పీ ఉపనేత టి.జీవన్‌రెడ్డి

3

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల

ఊరటనిచ్చిన
వర్షం...

- కమ్మునూర్ సమీపంలో గోదావరిలో పెరుగుతున్న ఉధృతి
- మల్లాపూర్‌లో అత్యధికంగా 46 మి.మీ.ల వర్షపాతం నమోదు

2

పోతారం చెరువును
ఎల్లంపెల్లి నీటితో నింపాలి

- అఖిలపక్ష నాయకుల డిమాండ్
- చెరువు నుంచి కలెక్టరేట్ వరకు మహాపాదయాత్ర ప్రారంభం

15

- కొడిమ్యాల

పాదయాత్ర చేపట్టిన అఖిలపక్ష నాయకులు



సినీనటి కవిత పూజలు



వైభవంగా
వార్షికోత్సవం

- పోచమ్మతల్లి ఆలయంలో భక్తుల సందడి
- 500 మహిళలతో కుంకుమ పూజలు
- హాజరైన సినీనటి కవిత

16

- జగిత్యాల టౌన్



పోచమ్మతల్లి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

సాక్షర భారత్ పరీక్షలు



పరీక్ష రాస్తున్న వయోజనులు

గొల్లపల్లి : గొల్లపల్లి మండలంలో సాక్షర భారత్ అభ్యాసకుల 13వ విడత వార్షిక పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం 25 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 240 మంది అభ్యాసకులకు 185 మంది వయోజనులు పరీక్ష రాశారు. పరీక్ష కేంద్రాలను సాక్షర భారత్ జిల్లా సూపర్‌వైజర్ తిరుపతిరావు, మండల కో-ఆర్డినేటర్ నేరెళ్ల జల పర్యవేక్షించారు. కాగా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఓ పరీక్ష కేంద్రంను స్థానిక సర్పంచ్ చెవులమద్ది అమ్మాయి హన్మాండ్లు సందర్శించారు. ఎన్ఐఓఎస్ పరీక్షల్లో భాగంగా పరీక్షలు నిర్వహించినట్లు ఎంసీవో జల తెలిపారు.

మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా చేయాలి

● ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు వినతిపత్రం అందజేత ● ఎంపీ కవితను కలువనున్న కౌన్సిలర్లు



ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుకు వినతిపత్రం అందిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు

మెట్‌పల్లి: మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి రాజీనామా డిమాండ్ చేస్తూ ఆదివారం పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు వినతిపత్రం అందించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో వైస్ చైర్మన్ మార్గం గంగాధర్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బర్ల సాయన్నతో పాటు పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర రాజధానికి తరలివెళ్లారు. రాజధానిలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావును కలిసి వినతిపత్రం అందించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఆదేశాల మేరకు చైర్‌పర్సన్‌గా ఉమారాణిని ఎన్నుకున్నామని, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నందున చైర్‌పర్సన్ ఉమారాణిని రాజీనామా చేయించి పదవి నుంచి తప్పించాలని కోరారు. నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవితను కలువడానికి రాష్ట్ర రాజధానిలో మెట్‌పల్లి బల్దియా కౌన్సిలర్లు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. చైర్‌పర్సన్ ఉమారాణి రాజీనామా డిమాండ్ చేస్తూ పదకొండు మంది మున్సిపల్ కౌన్సిలర్లు, ఇరువురు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల సంతకాలతో కూడిన వినతిపత్రం ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుకు అందించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు ఉండడం విశేషం. మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా డిమాండ్‌తో మెట్‌పల్లిలో బల్దియా రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ వివాదాన్ని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావులు ఎలా పరిష్కరిస్తారోనన్న ఆసక్తి నెల కొంది. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్గం గంగాధర్, కౌన్సిలర్‌లు బర్ల భాగిర్త, జక్కని బాబు, గైని లావణ్య, తుంగూరి అనూష, గజం లక్ష్మీ, ఎనగందుల వనజ, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బర్ల సాయన్న, నాయకులు గైని శ్రీనివాస్, గజం రవికాంత్, తుంగూరి మహేందర్, ఎనగందుల శ్రీనివాస్, ముంజ సత్యనారాయణ, చెర్లపల్లి ఆనంద్ గౌడ్ తదితరులున్నారు.

'బిగ్‌బాస్' నిర్వాహకులపై చర్యలు తీసుకోండి

పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నేతల ఫిర్యాదు

ధర్మపురి: ఓ ఛానెల్‌లో ప్రసారం అవుతున్న బిగ్‌బాస్‌షో నటీనటులు, నిర్వాహకులు, ఛానెల్ యాజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్మపురి పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం బీజేవైఎం జగిత్యాల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఫిర్యాదు వివరాలను విలేకరులకు తెలిపారు. మా టీవీలో ప్రసారం అవుతున్న బిగ్‌బాస్ షోలో అసభ్యకరమైన దృశ్యాలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కుటుంబ విలువలు దిగజార్చే విధంగా బిగ్‌బాస్ షోలో అనేక సన్నివేశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. బిగ్‌బాస్ షో నిర్వాహకులు, నటీ నటులు, ఛానెల్ యజమానుపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు రంగు అశోక్, బీజేపీ మండల అధ్యక్షులు బండారి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, గుంపుల మణిదీప్, జైనా ఉపసర్పంచ్ సంగెపు గంగారాం ఉన్నారు.



బీర్‌పూర్ మండలం కమ్మునూర్ వద్ద గోదావరిలో పెరిగిన నీటిమట్టం

ఊరటనిచ్చిన వర్షం..

● శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి 5 వేల క్యూసెక్కుల వరద నీరు
● కమ్మునూర్ సమీపంలో గోదావరిలో పెరుగుతున్న ఉధృతి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జగిత్యాల జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షం రైతులకు ఊరట ఇచ్చింది. ఆదివారం పలు చోట్ల భారీ వర్షం నమోదు కాగా, సెలవు దినం కావడంతో జనం ఇళ్లకే పరిమితమయ్యారు. గొల్లపల్లి, సారంగాపూర్, బీర్‌పూర్, మల్లాపూర్, జగిత్యాల, ధర్మపురి, మల్యాల, రాయికల్ మండలాల్లో భారీవర్షం నమోదైంది. మల్లాపూర్‌లో అత్యధికంగా 46 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. దీంతో ఆ మండలంలోని పలుచోట్ల పంట చేలల్లోకి నీరు చేరుకోగా, చింతల లక్ష్మికి చెందిన ఇల్లు వర్షానికి కూలిపోయింది. సారంగాపూర్ మండలం రేచపల్లి సమీపంలోని మ్యాడారం తండా శివారులో ఉన్న చెరువు పూర్తిగా నిండిపోవడంతో మత్తడి దూకి నీరు ప్రవహించింది. జగిత్యాల, ధర్మపురి ప్రధాన రహదారిపై అనంతారం సమీపంలో ఉన్న వాగు వద్ద నీటి ఉధృతి పెరిగింది. కడెం ప్రాజెక్ట్ నుంచి నీరు విడుదల చేయడంతో బీర్‌పూర్ మండలం కమ్మునూర్ సమీపంలో గోదావరి వద్ద నీటి ఉధృతి పెరిగింది. దీంతో స్థానికులను అధికారులు అప్రమత్తం చేశారు. గొల్లపల్లి, మల్యాల, ధర్మపురిలో కూడా భారీ వర్షంతో చెరువులు, కుంటల్లోకి కొంతమేర నీరు వచ్చి చేరింది.



జగిత్యాలలో కురుస్తున్న వర్షం

మల్లాపూర్‌లో 46 మి.మీ.ల వర్షపాతం

అత్యధికంగా మల్లాపూర్ మండలంలో 46 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. జగిత్యాలలో 37.6 మి.మీ., సారంగాపూర్‌లో 31.4 మి.మీ., రాయికల్‌లో 26.4 మి.మీ., ధర్మపురిలో 36.2 మి.మీ., గొల్లపల్లిలో 21.2 మి.మీ., పెగడపల్లిలో 25.4 మి.మీ., మల్యాలలో 29.6 మి.మీ., కొడిమ్యాలలో 18.8 మి.మీ., వెల్గటూర్‌లో 21.4 మి.మీ.ల వర్షపాతం నమోదైంది.

శ్రీరాంసాగర్‌కు పెరిగిన వరద ఉధృతి

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు వరద ఉధృతి పెరిగింది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల వల్ల ప్రాజెక్ట్‌లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. మహారాష్ట్ర ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో పాటు విదర్భ ప్రాంతంలో అల్ప పీడన ప్రభావం ఎక్కువగా ఉంది. దీంతో అక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి.

ఆదివారం ప్రాజెక్ట్‌లోకి 5,116 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరింది. అయితే రానున్న రెండు రోజుల్లో మరింత వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉందని ప్రాజెక్ట్ అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా ఆదివారం సాయంత్రం నాటికి ప్రాజెక్ట్ నీటిమట్టం 9.656 టీఎంసీ(1055.50 అడుగులు)లుగా ఉంది. గత ఏడాది ఆగస్టు 20న ప్రాజెక్ట్ నీటిమట్టం 40.203 టీఎంసీ(1075.20 అడుగులు)లుగా ఉంది.

కానిస్టేబుల్‌పై ఒకరి దాడి : కేసు నమోదు



దాడిలో గాయపడ్డ కానిస్టేబుల్

రాయికల్: ఇసుక ట్రాక్టర్‌లను అడ్డుకుని స్టేషన్‌కు తరలిస్తున్న కానిస్టేబుల్‌పై ఒక వ్యక్తి దాడి చేసి గాయపరిచిన సంఘటన రాయికల్ మండలం రామాజీపేట గ్రామ శివారులో ఆదివారం రాత్రి జరిగింది. జగిత్యాల రూరల్ సీఐ శ్రీనివాస్ చౌదరి కథనం మేరకు.. ట్రాక్టర్‌లలో ఇసుక అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం రావడంతో కానిస్టేబుల్ అనిల్ రామాజీపేట గ్రామశివారులో నిఘా వేశాడు. ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్‌ను ఆపి స్టేషన్‌కు తరలిస్తుండగా రాయికల్‌కు చెందిన ట్రాక్టర్ ఓనర్ గోపాల్ అనే వ్యక్తి కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడ్డాడు. ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. కానిస్టేబుల్ అనిల్ ఇసుక ట్రాక్టర్‌లను స్టేషన్‌కు తరలించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడటంతో పాటు కానిస్టేబుల్‌పై దాడి చేసిన గోపాల్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎస్ఐ శివకృష్ణ ఉన్నారు.

రాజన్న సన్నిధిలో రుద్రయాగం

● శ్రీస్వామివారికి ఘనంగా రుద్రాభిషేకం, మహాలింగార్చన


రుద్రయాగం నిర్వహిస్తున్న అర్చకులు


మహాలింగార్చన నిర్వహిస్తున్న అర్చకులు

వేములవాడ : దక్షిణకాశీ వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో ఆదివారం రుద్రయాగం ఘనంగా నిర్వహించారు.

శ్రావణ చతుర్దశి, మాస శివరాత్రి సందర్భంగా ఆలయ స్థానాచార్యులు గోపన్నగారి శంకరయ్య నేతృత్వంలో 11 మంది రుత్విజులు, వేదపండితులు ఉదయం శ్రీరాజరాజేశ్వరస్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వ హించారు. అనంతరం శ్రావణమాస ప్రత్యేక పూజల సత్వర ఫలితం కోసం శ్రీస్వామివారి కల్యాణ మంట పంలో రుద్రయాగం నిర్వహించి పూర్ణాహుతి గావిం చారు. ఎనిమిది మంది వేద పండితులు నాగిరెడ్డి మండపంలో వేదపారాయణం గావించారు. సాయం త్రం గం.6-30లకు శ్రీస్వామివారికి మహాలింగార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా 365 మట్టి లింగాలను రూపొందించి లింగాకారంలో అమర్చారు. 365 పిండి ప్రమిదలను లింగాకారంలో అమర్చి జ్యోతులు వెలిగించారు. ఆలయ ఈవో దూస రాజేశ్వర్, బీజేపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, నగరపంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ, ఆలయ ఏఈవో ఉమారాణి, సిబ్బంది, భక్తులు ఈ సందర్భంగా శ్రీస్వా మివారిని దర్శించుకున్నారు.

పాతకక్షలతోదాడి

సుల్తానాబాద్: మండలంలోని రేగడిమద్దికుంటలో పాతకక్షలతో దాడి జరిగి వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం గొల్లపల్లికి చెందిన బొడ్డు కొమురయ్యకు అదే గ్రామానికి చెందిన తమ్మళ్ల కొమురయ్య మధ్య వారి పిల్లల విషయంలో గొడవలు జరిగి పెద్దవయ్యాయి. 18న రాత్రి మృతుడు బొడ్డుకొమురయ్య అనుకోకుండా తమ్మళ్ల కొమురయ్య ఇంటి వద్ద నుంచి వెళ్తుండగా బొడ్డుకొమురయ్యపై కర్రతో దాడి చేయగా తలకు తీవ్రగాయమైంది. వెంటనే కుటుంబసభ్యులు హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కొమురయ్య(60)ఆదివారం మృతిచెందాడు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమ్మళ్ల కొమురయ్యతోపాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

తల్లి మందలించిందని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

గొల్లపల్లి : గొల్లపల్లి మండలం లొత్తునూర్ గ్రామంలో బెత్తపు రాణి (16) అనే ఇంటర్ విద్యార్థిని తల్లి కళాశాలకు వెళ్లమని మందలించినందుకు క్రిమి సంహారక మందు తాగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బెత్తపు యశోద-శ్రీనివాస్ దంపతుల పెద్ద కూతురైన రాణి జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. అయితే ఇటీవల కొంతకాలంగా కళాశాలకు వెళ్లకుండా ఇంటివద్దే ఉంటుంది. ఈ క్రమంలో తల్లి కళాశాలకు ఎందుకు వెళ్లడం లేదని మందలించింది. దీంతో క్షణికావేశానికిలోనైన విద్యార్థిని పురుగుల మందు అపస్మారక స్థితిలోకి వెళ్లగా గమనించిన కుటుంబ సభ్యులు వైద్య చికిత్సల నిమిత్తం జగిత్యాల జిల్లా ప్రధానాసుపత్రికి తరలించి వైద్యరకిత్సలు చేయిస్తున్నారు.

29న క్రీడా పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్: 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను నిర్వహించాలని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం(టీఎస్) తీర్మానించింది.

ఆదివారం స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్ నర్సయ్య మాట్లాడుతూ పాఠశాలలో క్రీడా నిర్వహణకు క్రీడా రుసుం పెంపొందించుటకు జిల్లా విద్యాధికారి ద్వారా కృషి చేస్తానన్నారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడా దినోత్సవాన్ని ప్రతి పాఠశాల్లో విధిగా నిర్వహించి క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తిని నింపాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర బాధ్యులు జి లక్ష్మన్, సిహెచ్ సంపత్‌రావు, కె కృష్ణ, సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు బేడీలు వేసినందుకే కేసీఆర్‌కు అవార్డు

● సీఎల్పీ ఉపనేత టి.జీవన్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న జీవన్ రెడ్డి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ఖమ్మం జిల్లాలో రైతులకు బేడీలు వేసినందుకే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అవార్డు లభించిందని సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే టి.జీవన్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణం వల్ల తాము నష్టపోతున్నామని, రైతులు ఆందోళన చేస్తే కేసులు పెట్టడమే కాకుండా బేడీలు వేసి జైలుకు పంపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉందన్నారు. ఆయనకు అవార్డు రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రాని యెడల కనీస మద్దతు ధరను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు కొంత బోనస్‌ను అందిస్తాయన్నారు. మన ముఖ్యమంత్రి కేంద్రంపైనే నెపం మోపి తప్పించుకున్నాడని అన్నారు. వరిధాన్యానికి క్వింటాల్‌కు రూ.3 వేలు, పసుపు, మిర్చి పంటలకు రూ.10 వేలు ఉండాలని, కేసీఆరే కేంద్రానికి నివేదికలు పంపారని అన్నారు. గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు పంటలు తగులబెట్టుకున్నప్పటికీ ఒక్క రూపాయి కూడా బోనస్ ఇవ్వలేదని, ఆరోపించారు. రుణమాఫీ అనేది దేశంలో మొదటిసారి కాదని, ఎప్పుడైనా ఏక మొత్తంలోనే రుణమాఫీ జరిగిందని, కేసీఆర్ విడతలవారీ రుణమాఫీ వల్ల వడ్డీలకే ఆ డబ్బులు సరిపోయాయని అన్నారు. ఖరీఫ్ ప్రారంభమైన రెండున్నర మాసాలు గడిచిందని, ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదన్నారు. ఏ రాష్ట్రంలోనైనా ఖరీఫ్, రబీకి ముందు ముఖ్యమంత్రి స్వయంగా ఎస్ ఎల్‌బీసీ సమావేశాలు ఏర్పాటు చేసి బ్యాంకర్లకు టార్గెట్లు పెట్టడంతో పాటు వారికి విశ్వాసం కలిగిస్తారని, మన ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎల్‌బీసీ సమావేశాలకు హాజరు కాలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతులకు గిట్టుబాటు కావడం లేదని, అవార్డు పొందిన సీఎం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. రైతులను ఆదుకునేందుకు పార్టీలకతీతంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బల్దియా చైర్ పర్సన్ టి. విజయలక్ష్మి, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, వైస్ చైర్మన్ సిరాజోద్దీన్ మన్సూర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండ శంకర్, మండల పరిషత్ ఉపా ధ్యక్షుడు గంగం మహేష్, కౌన్సిలర్లు కోర్టు శ్రీను, పుప్పాల అశోక్ కుమార్, రజనీకాంత్, ముఖేష్ కన్నా, రఘువీర్ గౌడ్, రియాజ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

పెళ్లి రోజునే.. తిరిగిరాని లోకాలకు

● పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

వేములవాడ టౌన్ : వరకట్న వేధింపులకు ఓ అబల బలైంది. కన్న బిడ్డను వేరే ఊరికిచ్చి పెళ్లి చేయలేక కళ్ల ముందే వుండాలనే ఆశతో కన్న కూతురిని సొంత ఊరిలోనే ఓ అబ్బాయితో గడిచిన సంవత్సరం పెళ్లి చేసారు. వరకట్న వేధింపులకు భరించలేక సరిగ్గా వాళ్ల పెళ్లి రోజున్నే పురుగుల మందు తాగి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయింది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ మండలం శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన గుడిసే లింగయ్య కనుకమ్మ దంపతుల కూతురు అశ్విని (26)ను అదే గ్రామానికి చెందిన కొల్లపూర్ రాజయ్య బుచ్చవ్వ దంపతుల కూమారుడు రవి కుమార్‌కు రూ. 3 లక్షల కట్నం ఇచ్చి గడిచిన సంవత్సరం ఆగస్టు 19వ తేదిన వివాహం చేసారు. ఇస్తామన్నా రూ. 3 లక్షల వరకట్నం ముట్టిన ప్పటికి అదనపు వరకట్నం కోసం తరచు రవి వేదిస్తు కోడుతుండేవాడని, రవి కుమార్‌తో పాటు అత్తమామలు కూడా అధిక వరకట్నం తీసుకురావాలని వేధించేవారిని స్థానికులు తెలిపారు. దీంతో తమ సమస్యను కన్న తల్లి దండ్రుకు చెప్పుకోలేక చేసేదేమి లేక శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. దీంతో గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతు శనివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు మృతదేహన్ని డీఎస్పీ అవధాని చంద్రశేఖర్, టౌన్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ షేపి పరిశీలించి మృతురాలు తండ్రి లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త, అత్త, మామ, ఇద్దరు ఆడపడచులు, మరిదిపై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహన్ని కరీంనగర్ తహసీల్దార్‌తో శవపంచానామ చేయించి కేసు పరిశీన చేస్తున్నట్లు డీఎస్పీ చంద్రశేఖర్ తెలిపారు.

26న సబ్ జూనియర్స్ జూడో జట్టు ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో 26న నగరంలోని మంకమ్మతో టలోని సాయిమానేరు పాఠశాలలో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు సబ్‌జూనియర్స్ బాలబాలికల జూడో జట్టు ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కడారు అనంతరెడ్డి, గసిరెడ్డి జనార్దన్ రెడ్డిలు తెలి పారు. అండర్-11 నుంచి అండర్-15 వయస్సు మధ్య క్రీడాకారులు అర్హులని పేర్కొన్నారు.

25 కేజీలలోపు నుంచి 55 కేజీలలోపు విభాగంలో బాలబాలికలకు వేర్వేరుగా పోటీ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తిగల క్రీడా కారులు వయస్సు ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డులతో ఉదయం 11 గంటలకు సాయి మానేరు పాఠశాలలో రిపోర్టు చేయాలని, ఇతర వివరాలకు 9949830494 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

డెంగ్యూ వ్యాధి లక్షణాలతో వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్: మండలంలోని మచినపెల్లి గ్రామానికి చెందిన రోమాల సతీష్ (25) డెంగ్యూ వ్యాధి లక్షణాలతో మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు పట్టణంలో హమాలీ పనిచేసేవాడు. గత 15 రోజుల క్రితం జ్వరం రాగా పట్టణంలోని ఓ ప్రైవేట్ హస్పిటల్‌లో చికిత్స తీసుకొని జ్వరం తగ్గకపోవడంతో హైద్రాబాద్‌లోని గాంధీ అస్పత్రిలో వారం రోజులుగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు.

పత్తి మందు పిచికారి చేస్తూ వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్: మండలంలోని కోరెపెల్లి గ్రామానికి చెందిన బౌతు యాదగిరి (45) పత్తి మందు కొడుతూ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. గ్రామస్థులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ఆదివారం ఉదయం పత్తి చేనుకు మందు పిచికారి చేస్తున్న సమయంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన కుటుంబీకులు హస్పిటల్‌కు తరలిస్తున్న సమయంలో మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య భాగ్యలక్ష్మీ, ఇద్దరు పిల్లలున్నారు.

వృద్ధురాలి దారుణ హత్య


హత్యకు గురైన స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ సీఐ

కొడిమ్యాల : మండలంలోని తిర్మలాపూర్ అనుబంధ గ్రామమైన దమ్మయ్యపేట గ్రామానికి చెందిన బొజ్జె రాజమల్లవ్వ(70) వృద్ధురాలిని గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారు. మంచంలో పడుకొని ఉన్న రాజమల్లవ్వ మెడపై ఆయుధంతో గుర్తు తెలియని వారు హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, గ్రామస్తులు పోలీసులు తెలిపారు. హత్య సంఘటన స్థలాన్ని జగిత్యాల డీఎస్పీ కర్ణాకర్ పరిశీలించారు. మృతురాలి కూతురు తుపాకుల లక్ష్మి ఫిర్యాదు మేరకు మల్యాల సీఐ కృపాకర్ ఆధ్వర్యంలో కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

ఆకతాయిపై కేసు నమోదు

ఓదెల: మండలంలోని పొత్కపల్లికి చెందిన సుస్మిత అనే వివాహిత పట్ల ఫోన్‌లో వేధింపులకు గురిచేస్తున్న పర్లపల్లి రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు పొత్కపల్లి ఏఎస్ఐ ప్రసాద్‌రావు తెలిపారు. మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె తల్లిగారి గ్రామమైన వీణవంక మండలం కనపర్తికి చెందిన పర్లపల్లి రమేస్ తన స్మార్ట్ ఫోన్‌ద్వారా సుస్మిత వాట్సప్‌కు అలాగే భర్త రంజిత్ వాటప్స్‌కు అసభ్యమేసేజ్‌లు చేస్తూ భార్యభర్తలను వేధింపులకు గురిచేస్తున్నాడని తెలిపారు. ఈ మేరు బాధితురాలి ఫిర్యాదు మేరకు రమేష్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

గొల్లపల్లి : గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామానికి చెంది న చిర్ర సరిత అనే నిరుపేద కుటుంబం దీనస్థితిని ఫేసుబుక్ ద్వారా తెలుసుకున్న జగిత్యాలకు చెందిన బందెల ప్రతాప్ అనే దాతలు మేమున్నామంటూ ముందుకువచ్చి ఆర్థిక చేయూతనందించారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో నిరుపేద మహిళకు రూ. 10 వేల నగదుతో పాటు క్వింటాల్ సన్నరకం బియ్యంను అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా తమ కుటుంబానికి ఆసరా గా నిలిచిన దాతలకు సరిత ప్రత్యేక ధన్యవాదాలు తెలపగా తను పోస్ట్ చేసిన సరిత దీనగాథకు స్పందించి ముందుకు వచ్చిన దాతలకు గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు కిష్టంపాట రమేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

అస్తవ్యస్తంగా మిషన్ భగీరథ పనులు

- మట్టితో పూడుకుపోయిన డ్రైనేజీ
- ఇళ్ల మధ్య నిలుస్తున్న వర్షపు నీరు
- పట్టించుకోని అధికారులు



ఇళ్ల మధ్య నిలిచిన వర్షపు నీరు

గొల్లపల్లి : గొల్లపల్లి మండలం రాపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ పనులు అస్తవ్యస్తంగా కొనసాగుతున్నాయి. పైపు లైన్ నిర్మాణ పనుల నిర్వ హణలో భాగంగా రోడ్డు పక్కన పైపు లైన్ వేసే క్రమంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రైనేజీ పైపులు మట్టితో పూడుకుపోయి పంట పొలాల్లోంచి వచ్చే వరద నీరు ముందుకు వెళ్లలేక అక్కడే నిల్వ ఉంటున్నాయి. రోజులు గడుస్తున్న మర మ్మతు పనులకు నోచుకోక వర్షపు, పొలాల నుంచి వచ్చే వరద నీరు బస్టాండ్ సమీపంలో రోడ్డు ప్రక్కన సైడ్‌బర్మ్‌లో నిండిపోయి చుట్టు పక్కల ఇళ్లలోకి దుర్గంధం వెదజల్లుతుంది. పంటపొలాల్లోంచి వచ్చే వర ద నీటితో పాటు వర్షపు నీరు ఇళ్లమధ్య నిలుస్తుం డటంతో ఈగ దోమలు, గేదేలు, ఈగలు, దోమలకు అడ్డాగా మారి మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులను వ్యాపింపజేస్తుంది. దీంతో స్థానికులు తీవ్ర తీవ్ర అసౌకర్యం చెందుతుఉ అధికారుల ఉదాసీన వైఖరి పట్ల అసహనం చెందుతున్నారు. బస్టాండ్ స మీపంలో గతంలో వరద నీరు వెళ్లడానికి వేయించిన సిమెంట్ పైపు మట్టితో పూడుకుపోయి అక్కడే నిలు స్తుండటం వల్ల ప్రజలు, దాని నుంచి వచ్చే దుర్వాసన కు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజుల తరబడి మరమ్మతు పనులకు నోచుకోకపోవ టంతో వరద నీరు నిలిచి మురికికూపాలను తలపిస్తు న్నాయి. మురికి నీటి పై ఈగలు, దోమలు తిష్టవేసి స్థానిక ప్రజలను తరచుగా అనారోగ్యాలకు గురి చేస్తుంది. పలు చోట్ల మురికి నీరు ముందుకు పోయే పరిస్థితి లేక ఇళ్ల మధ్యన నిలుస్తూ తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తున్న పట్టించుకోవటం లేదని స్థానికులు వాపో తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన మరమ్మతు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నతాధి కారులను స్థానికులు కోరుతున్నారు.

మరమ్మతు పనులు చేపట్టాలి



పైన ఉన్న పంటపొలాల్లోంచి వచ్చే వరద నీరు గతంలో వేసిన సిమెంట్ పైపు ద్వారా కింద ఉన్న తాళ్లకుంటలోకి పోయేవి. అయితే ఇటీవల మిషన్ భగీరథ నిర్మాణ పనులు నిర్వహిస్తున్న క్రమంలో మట్టితో పూడుకుపోయి నీరు వెళ్లలేని దుస్థితి నె లకొంది. దీంతో నీటి నుంచి వచ్చే దుర్వాసనకు స్థానికులు అనారోగ్యాల బారిన పడు తూ ఆసుపత్రుల పాలవుతున్నారు. సంబంధిత అధికారులు యుద్ధప్రతి పాదికన చర్యలు చేపట్టి మర మ్మతు పనులు చేయించాలి.

- కోలా రాములు, ఉప సర్పంచ్, రాపల్లె

అధికారులు పట్టించుకోవడం లేదు



కొంత కాలంగా ఇళ్ల మధ్య వరద, వర్షపు నీరు చేరి దుర్గంధం వెదజల్లుతూ తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తుంది. దీంతో తరచుగా ఆసుపత్రుల పాల వుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదు. త్వరిత గతిన చర్యలు చేపట్టి నీరు నిల్వ ఉండకుండా చూడాలి.

-గండ్ర అశోక్ రావు, స్థానికుడు

నెలాఖరులోగా హరితలక్ష్యం సాధించాలి

పెగడపల్లి : ఈ నెలాఖరులోగా మండ లంలో హరిత లక్ష్యం పూర్తి చేయాలని పెగడపల్లి ఎంపీడీవో నీలగిరి దివ్య దర్శన్‌రావు పేర్కొన్నారు. పెగడపల్లి మండ లంలోని నామా పూర్, నందగిరి, కీచులా టపల్లి, ఎల్లాపూర్, రాంభద్రునిపల్లి గ్రామాల లో ఆదివారం ఈవోపీఆర్‌డీ జయశీల, ఏపీవో వేణుతో కలిసి ఎంపీడీవో దివ్యదర్శన్ రావు మొక్కలు నాటే ప్రదేశాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉపాధిహామీ సిబ్బంది కూలీలను ఉద్దేశించి ఎంపీ డీవో మాట్లాడుతూ నాలుగైదు రోజు లుగా వర్షాలు కురుస్తున్నందున మండలం లోని అన్ని గ్రామాలలో కురుస్తున్నందున మండలంలోని అన్ని గ్రామాల్లో లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటేందుకు ప్రజా ప్రతినిధులు, గ్రామస్థుల సహకారం తో లక్ష్యం పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు గంగాధర్, వాజి ద్, శ్రీనివాస్, స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు.

వయోజనుల అక్షరాభ్యాసంపై పరీక్షలు



కీచులాటపల్లిలో పరీక్ష రాస్తున్న వయోజనులు

పెగడపల్లి : పెగడపల్లి మండలంలోని 26గ్రామాల్లో ఆదివారం సాక్షరభారత్ కేంద్రాలలో అక్షరాభ్యాసంపై వయో జనులకు రాత పరీక్షలు నిర్వహించారు. మండలంలోని 26గ్రామాల్లో గ్రామ కోఆర్డినేటర్‌కు ఐదుగురికి చొప్పున 52మంది కోఆర్డినేటర్ల పరిధిలో 260మందికి పరీక్షలు నిర్వహించారు. పరీక్ష కేంద్రాలు సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ స్వామి, పంచాయతీ కార్యదర్శులు స్వప్న, గంగాధర్, చారి, వాజిద్ తదితరులు పరిశీలించారు.

కొడిమ్యాల: మండలంలోని 16 గ్రామ పంచాయతీలలోని సాక్షరభారతి అభ్యాసకులకు ఆదివారం పరీక్షలను సంబం ధిత అధికారులు నిర్వహించారు. 160 మంది అభ్యాసకులు పరీక్షలకు హాజరైనారు. నల్లగొండ, తిప్పయ్యపల్లి, నమిలి కొండ పరీక్ష కేంద్రాలను రాష్ట్ర పరిశీలకులు వి. రాజేంద్రప్ర సాద్, పీఓ రాజేందర్, సూపర్‌వైజర్ తిరుపతిరావు, రాంరెడ్డి, ఎంసీఓ జలెందర్‌లు పరిశీలించారు.

అంజన్నను దర్శించుకున్న జనగామ జేసీ

మల్యాల : జనగామ జిల్లా జాయింట్ కలెక్టర్ వనజదేవి ఆదివారం కొండగట్టు శ్రీఆంజనేయస్వామిని దర్శించు కున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనం తరం అర్చకులు శ్రీస్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆలయ అధికారులు జేసీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో జమున, శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యుడు

ధర్మపురి: ధర్మపురి టీటీడీ కళ్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి ఆదివారం మంచి స్పందన లభించింది. స్థానిక లయన్స్ క్లబ్ సహకారంతో రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులు, టెక్నీషియన్లు సీహెచ్ వెంకటేష్, ప్రభాకర్, ఏ. శ్రీనివాస్, వై. కుమార్, సిబ్బంది సుమారు 200 మంది రోగులకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో అత్యవసరంగా 30 మంది రోగులకు ఆపరేషన్లు చేయా లని నిర్ణయించారు. అనంతరం వారందరిని తమ వెంట తీసుక వచ్చిన వాహనంలో ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ నెల 21 న వారందరికి ఆపరేషన్ చేసి తిరిగి ఇంటికి పంపించడం జరుగుతుంద ని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. రోగులకు లయన్స్ క్లబ్ పక్షాన పండ్లు, పాలు అందించారు. రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని లయన్స్ క్లబ్ పక్షాన సన్మానించారు. అంతకు ముందు ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ధర్మపురి సీఐ సీహెచ్ శ్రీనివాస్, మండల తహసీల్దార్ నవీన్‌కుమార్ కలిసి ప్రారంభించారు ఈ శిబిరాన్ని నిర్వహించిన లయన్స్ క్లబ్ సభ్యులు అభినందనీయులని తమ ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ధర్మపురి బ్రాంచ్ అధ్యక్షులు జక్కు రవీందర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఇందారపు రామక్రిష్ణ, ఉపాధ్యక్షులు సంగి ఆనంద్, అక్కెనపెల్లి రాజేందర్, కోశాధికారి రంగ శంకరయ్య, సంయుక్త కార్యదర్శి బొల్లం హరి, ఆర్గనైజర్ పైడి మారుతి, భీమనాతి అశోక్, సాయిని సత్యనారాయణ, అక్కెనపెల్లి సునీల్‌కుమార్, సాయిని శ్రీనివాస్, గునిశెట్టి రవీందర్, కోటగిరి శ్రావణ్‌కుమార్, మురికి శ్రీనివాస్, ఉప్పుల రమేష్, డాక్టర్ సర్దారావు, పిన్న శ్రీనివాస్, అక్కెనపెల్లి మురళీధర్, జక్కు దేవేందర్, మహంకాళి శ్రీనివాస్, ముత్యాల కిషన్, పెండ్యాల బాలక్రిష్ణ, చుక్క భీమరాజు, రంగ హరినాథ్, కొండ వినయ్, పప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ తరగతులు ప్రారంభం

కొడిమ్యాల: కొడిమ్యాలలోని ఆదర్శ పాఠశాలలో ఆదివారం ఎంసెట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ తరగతులను ప్రారంభించారు. పాఠ శాల యాజమాన్య కమిటీ చైర్మెన్ సలాం మాట్లాడుతూ ఎంసెట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ జిల్లాలోనే మొదటిదన్నారు. కోచింగ్‌ను విని యోగించుకునే విద్యార్థులకు టిఫిన్‌లు కూడా అందిస్తామన్నారు. ఎంపీసీ టాపర్ పూజిత, బైపీసీ టాపర్ శివాణి సీఈసీ టాపర్ శ్యామలలకు 500 రూపాయల నగదును అందించారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణగౌడ్, కమిటీ సభ్యులు సత్యనారాయణ, స్వామి, వజ్రమ్మ, శుకూర్, అధ్యాపకులు వనజ, శిరీష, మమత, శైలజ, పద్మలత, మానస, రాజేశ్వరీ పాల్గొన్నారు.

రెడ్డిలను కించపరిచే వ్యాఖ్యలు సరికాదు

మల్యాల : సీఎం ఓఎస్‌డీ దేశపతి శ్రీనివాస్ రాజ్యాంగబద్ధ పదవిలో ఉంటూ ఓ చర్చ కార్యక్రమంలో రెడ్ల మనోభావాలను కించపరిచే విధంగా వ్యాఖ్యానించడం సరికాదని పలువురు రెడ్డి సంఘాల నాయకులు పేర్కొన్నారు. రాజకీయ స్వార్థంతో పాలకుల మెప్పుకోసం అనాలోచితంగా మాట్లాడినందున క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బద్దం కిషన్ రెడ్డి, మధురెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మండలానికి చేరిన బీజేపీ పాదయాత్ర

మల్యాల : కొడిమ్యాల మండలంలోని పోతారం చెరువును ఎల్లంపెల్లి నీటితో నింపాలంటూ అఖిలపక్షం ఆధ్వర్యంలో పోతారం చెరువు నుంచి జగిత్యాల కలెక్టరేట్ వరకు చేపట్టిన పాదయాత్ర ఆదివారం సాయంత్రం మల్యాల మండలానికి చేరింది. కొండగట్టు వద్ద పాదయాత్రకు మండల అఖిలపక్షం నాయకులు స్వాగతం ప లుకగా సోమవారం మండలంలోని బల్వంతాపూర్, సర్వాపూర్, మ ల్యాల మీదుగా జగిత్యాల వరకు పాదయాత్ర నిర్వహించనున్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

మల్యాల : స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మల్యాలలోని సోనియా గుడి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. రాజీవ్ చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నెల్ల రాజేశ్వర్ రెడ్డి, ఎంపీపీ శ్రీలత, జడ్పీటీసీ శోభరాణి, ఎంపీటీసీలు దూస వెంకన్న, మాజీ ఎంపీపీ ఆదిరెడ్డి, నాయకులు బద్దం రాజేశం, వేణు, చారీ, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నరికివేతకు గురవుతున్న తాటి చెట్లు

వెల్గటూర్: ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్లుంది గౌడన్నల పరిస్థితి. వెల్గటూర్ మండల కేంద్రంలో జగిత్యాల రహదారి వెడల్పు చేయడంలో భాగంగా రోడ్డు పక్కన ఉన్న తాటి చెట్లు నరికి వేస్తుండడంతో గీత కార్మికులు ఉపాధి కోల్పోతున్నామని గగ్గో లు పెడుతున్నారు. ఎక్సైజ్ అధికారుల నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండానే, కనీసం గీత కార్మికులకు తెలపకుండానే తాటి చెట్లు నరకడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. తాటి చెట్లు నరికి వేస్తున్నారని తెలిసిన గౌడ సంఘం నాయకులు హుటాహుటిన అక్కడికి చేరు కుని అడ్డుకున్నారు. ప్రభుత్వం ఓ పక్క హరితహారం పేరిట మొక్క లు నాటుతుంటే మరో పక్క అభివృద్ధి పేరిట చెట్లు నరకడం అన్యా యమని గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాటి చెట్లు నరకడం ఆపివేయాలని గీత కార్మికులు కోరుకుంటున్నారు.

స్వాగత ద్వారం నిర్మాణం కోసం భూమి పూజ

ధర్మపురి: ధర్మపురి ఎస్సీ కాలనీలో గల కాళికామాత ఆలయా నికి వెళ్లే దారిలో నూతనంగా నిర్మించే రెండు స్వాగత ద్వారాలకు ఆదివారం ప్రజా ప్రతినిధులు కొబ్బెర కాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఎస్సీ కాలనీలో బొల్లారపు సంజీవ్‌స్వామి అనే ఆలయ పూజారి ఇటీవల లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నూతన కాళి కామాత ఆలయాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మా త, పూజారి బొల్లారపు సంజీవ్‌స్వామి, సర్పంచ్ సంగి సత్యమ్మ, వైస్ ఎంపీపీ అయ్యోరు రాజేష్‌కుమార్, ఎంపీటీసీ అనం తుల విజ యలక్ష్మి-లక్ష్మణ్, వార్డు సభ్యులు బత్తిని మల్లయ్య, బీర్నేని నర్సయ్య, టీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు బారతపు మంజుల, కాంగ్రెస్, బీజేపీ మండల శాఖల అధ్యక్షులు పెరుమాళ్ల ఎల్లాగౌడ్, బండారి లక్ష్మణ్, ఆర్ఎస్ఎస్ జిల్లా ధర్మజాగరణ్ ప్రముఖ్ సంగి నర్సయ్య, ధర్మకర్త మామిడి లింగన్న, బీజేపీ జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, లక్కాకుల భగవంతరావు, సంగి శేఖర్, దొనకొండ నరేష్, ఉపారపు రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

హరిత ప్రసాదం పంపిణీ

వెల్గటూర్: మండలం లోని ప్రముఖ శైవ క్షేత్రం కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయంలో హరిత ప్రసాదం పేరిట ఆలయ చైర్మెన్ నారాయణ రావు ఆధ్వర్యంలో భక్తులకు మొక్కలు పంపిణీ చేశారు. రామగుండం కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ విజయ సారథి సతీ సమేతంగా కోటేశ్వర స్వామిని దర్శించు కొన్నారు. అనంతరం ఆలయం ఆవరణలో ఎస్సై వెంకటేశ్వర్ రావుతో కలిసి మొక్కలు నాటారు.

నరకానికి నకళ్లు... రహదారులు

- చినుకు పడితే చిత్తడిగా మారుతున్న శివారు రోడ్లు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహన చోదకులు



సహారా మైదానం సమీపంలో కాలువ గట్టున ఇలా..

మెట్‌పల్లి: నరకానికి నకళ్లుగా మెట్‌పల్లిలో పలు రహదారులు మారాయి. చినకు పడితే చాలు చిత్తడిగా మారుతున్న రహదారుల వల్ల ప్రతినిత్యం వాహన చోదుకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా శివారుల కాలనీల్లో రహదారుల వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయింది. మెట్‌పల్లి నుంచి వెల్లుల్ల వైపుకు, మెట్‌పల్లి నుంచి రేగుంట వైపుకు రాజీవ్‌నగర్, ఐపీ నగర్ కాలనీల మీదుగా వెళ్లే కాకతీయ కాలువ గట్టు రహదారి బురదమయంగా మారింది. దీంతో ప్రతినిత్యం సంబందిత రహదారి గుండా రాకపోకలు సాగించే వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు పట్టించుకొని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

సీసీ రహదారులు నిర్మించాలి



పట్టణంలో అవసరమైన ప్రాంతాల్లో సీసీ రహదారులను నిర్మించాలి. సీసీ రహదారుల నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేయాలి. బురదమయమైన రహదారుల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

– బొడ్ల రమేశ్, యువకుడు, మెట్‌పల్లి

సమస్యను పరిష్కరించాలి



పట్టణంలో బురదమయంగా మారిన రహదారుల సమస్యను పరిష్కరించాలి. శివారు కాలనీలైన సాయిరాంనగర్ కాలనీ, బీడీకాలనీ, రాజీవ్ నగర్, ఐపీనగర్ తదితర కాలనీల శివారులో రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయి.

– దేవరాజు శ్రీనివాస్ రాజు, యువకుడు, మెట్‌పల్లి

మెట్‌పల్లిలో కాంగ్రెస్ ఆందోళన

– అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వాలని రాస్తారోకో



మెట్‌పల్లిలో రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి: అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మెట్‌పల్లిలో కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేశారు. పట్టణంలోని రెడ్‌క్రాస్ భవనం వద్ద జాతీయ రహదారిపై సుమారు అరగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించడంతో పాటు అర్హులైన ప్రతీ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు బొర్రోళ్ల గంగారాం, వాల్గొట్ మహేశ్, మహ్మద్ రైసోద్దిన్, ఎర్రొళ్ల హన్మాండ్లు, దోనోజుల వెంకటేశ్, యామ రాజయ్య, ఆకుల ప్రవీణ్, పొట్ట ప్రేమ్ కుమార్, కోట అనిల్, మహేశ్, ప్రణయ్, షరిఫోద్దిన్ పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో సాక్షర భారత్ పరీక్షలు

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో ఆదివారం సాక్షర భారతీ ప్రాథ మిక అక్షరాస్యత పరీక్షలను పలువురు అభ్యాసకులు రాశారు. మల్లాపూర్, ముత్యంపేట, రాఘవపేట, నడికుట తదితర గ్రామ పంచాయితీ ఆవరణలో గ్రామస్థాయి కో ఆర్డినేటర్‌లు అభ్యాసకులచే సంబంధిత పరీక్షలను రాయింపజేశారు.

ముత్యంపేటలో బోరుబావి ప్రారంభం

మల్లాపూర్: మండలంలోని ముత్యంపేట గ్రామంలో నెలకొన్న తాగునీటి ఎద్దడి నివారణకు ఏర్పాటు చేసిన బోరుబావిని ఆదివారం పలువురు నాయకులు ప్రారంభించారు. 14 వ ఆర్థిక సంఘం నిధులు వెచ్చించి సంబంధిత పనులను పూర్తి చేశారు. స్థానికంగా తాగునీటి ఎద్దడిని నివారించాలని పలుమార్లు అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకుపోగా సంబంధిత పనులను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయితీ పాలకవర్గం, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఏళ్ల నాటి కళ... నెరవేరనున్న వేళ...

– ఘాటు రోడ్డు నిర్మాణంపై చిగురిస్తున్న ఆశలు
– కొండను పరిశీలించిన అధికారులు



గుట్టపై పరిశీలన జరుపుతున్న అధికారులు

మల్లాపూర్: ఏళ్ల నాటి కళ నెరవేరబోతోంది... మల్లాపూర్ మండల కేంద్రంలో గల సోమన్న గుట్టపైకి ఘాటు రోడ్డు నిర్మాణానికి ఆశలు చిగురిస్తున్నాయి... ఇటీవల పలువురు వివిధ శాఖల అధికారులు ఘాటు నిర్మాణానికై సంబంధిత అనుకూల పరిస్థితులను పరిశీలించారు. కొండ కింది నుంచి సోమన్న గుట్టపైకి ఘాటు రోడ్డు నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి ప్రభుత్వానికి నివేదించినట్లు సమాచారం. అతిపురాతనమైన కనకసోమేశ్వర దేవాలయం మల్లాపూర్ శివారున గల కొండపై ఉంది. స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో మల్లాపూర్‌కు వస్తుంటారు. అయితే గుట్ట కింద నుంచి పైకి వెళ్లడానికి ప్రస్తుతం కేవలం కాలినడకన మాత్రమే అవకాశముంది. అయితే నూతన ఘాటు రోడ్డు నిర్మాణం జరిపితే ద్విచక్ర వాహనాలు, కార్లు వంటి వాహనాలు సైతం కొండపైకి సులువుగా వెళ్లేందుకు వీలు ఉండనుంది. ఈ మేరకు ఘాటు రోడ్డు నిర్మాణానికి స్థానికులు ప్రతిపాదించడంతో సంబంధిత అధికారులు పరిశీలన జరిపారు. సుమారు రూ. 10 కోట్ల అంచనా నిధులను వెచ్చించి కొండ కింది నుంచి పై వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర ఘాటు రోడ్డు నిర్మాణం జరిపేందుకు పరిశీలన జరిపారు. ఘాటు రోడ్డు నిర్మాణం పూర్తయితే భక్తుల తాకిడి మరింత పెరగనుంది.

రాజీవ్‌గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

- మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతీదేవి



జయంతి వేడుకలను నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి: యువత రాజీవ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతీదేవి అన్నారు. ఆదివారం మాజీ ప్రధానీ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మెట్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద రాజీవ్ చిత్రపటానికి మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే జ్యోతీదేవి, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేకు కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాజీవ్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు బొర్రోళ్ల గంగారాం, వాల్గొట్ మహేశ్, మహ్మద్ రైసోద్దిన్, ఎర్రొళ్ల హన్మాండ్లు, దోనోజుల వెంకటేశ్, యామ రాజయ్య, ఆకుల ప్రవీణ్, పొట్ట ప్రేమ్‌కుమార్, కోట అనిల్, మహేశ్, ప్రణయ్, షరిఫోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

- **మెట్‌పల్లి మండలంలో...**

మండలంలోని వేంపేటలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేంపేటలో రాజీవ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ నాయకులు అల్లూరి మహేందర్‌రెడ్డి, లింగారెడ్డి, పుల్ల శేఖర్ గౌడ్, శంకర్, లక్‌పతిరెడ్డి, లింగారెడ్డి, శ్రీనివాస్, రాజు, గంగారాం, నర్సయ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు ఇలా... లక్ష్యం చేరేదెలా..?

- నాటడానికి నోచుకోని మొక్కలు



రాఘవపేటలో నిరుపయోగంగా హరితహారం మొక్కలు

మల్లాపూర్: పచ్చదనమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న హరితహారం కార్యక్రమం లక్ష్యాన్ని చేరుకోవడం లేదు. సంబంధిత అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఇలా అన్ని వర్గాల ఉద్యోగులు నిర్లక్ష్యం చేస్తున్న కారణంగా మొక్కలు నాటడానికి నోచుకోవడం లేదు. మండలంలోని ముత్యంపేట, రాఘవపేట గ్రామాల గ్రామ పంచాయతీ ఆవరణల్లో ఓ మూలకు హరితహారం మొక్కలను పడేసి ఉంచారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో నాటేందుకు తెచ్చిన మొక్కలను నేటి వరకు నాటకపోవడంతో నిరుపయోగంగా మారాయి. మొన్నటి వరకు వర్షాలు లేక మొక్కలు నాటేందుకు సుముఖత చూపకపోవడంతో పాటు ప్రస్తుతం విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ మొక్కలు ఎందుకు నాటడం లేదన్న ప్రశ్నలు వెలువెత్తుతున్నాయి. జిల్లా స్థాయి అధికారులు గ్రామాల్లో లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని ఎన్నిసార్లు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ కింది స్థాయి అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో లక్ష్యం ముందుకు సాగడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల తీరును మార్చాలని పలువురు కోరుతున్నారు.



ముత్యంపేటలో...

నేడు శాంతి కమిటీ సమావేశం

మెట్‌పల్లి: మెట్‌పల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మెట్‌పల్లి ఎస్‌ఐ అశోక్ తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని వేడుకలను ప్రశాంతంగా జరపడానికై శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినాయక మండప నిర్వాహకులు, యువజనులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

కన్నుల పండువగా రుద్రాభిషేకం



రుద్రాభిషేకంలో పాల్గొన్న మహిళలు

కోరుట్ల: మాస శివరాత్రిని పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం రుద్రాభిషేకాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి పలు ప్రత్యే క పూజలు, అర్చనలు, అభిషేకాలను నిర్వహించారు. ఆలయంలో గణపతి అభిషేకం, నవగ్రహ పూజ, ప్రధాన కలశ పూజలు జరిపారు. సామూహిక మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అల్లాడి ప్రవీణ్, తాటికొండ ఆంజనేయులు, చిదురాల వినోద్, రమ, కంఠాల అనిత, లింగ సుజాత పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

మల్లాపూర్: గత మూడు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రానికి చెందిన చింతల లక్ష్మీ అను మహిళకు చెందిన ఇల్లు ఆదివారం పాక్షికంగా కూలిపోయిందని వీఆర్వో సురేశ్ తెలిపారు. మండలంలో 46.0 మిల్లీ మీటర్ల వర్షాపాతం కురిసినట్లు అధికారులు తెలిపారు. ఇల్లు పాక్షికంగా కూలిపోవడంతో నివాసం కోల్పోయినట్లు బాధితురాలు వాపోయింది.

ప్రకృతి ఒడిలో పాఠాలు

సారంగాపూర్: మండలంలోని రంగపేట జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు పచ్చని చెట్ల మధ్యలో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసిస్తున్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో 170 మంది విద్యార్థులు చదువుతున్నారు. సుమారు ఎకరం ఖాళీ స్థలంలో కొంత భాగం క్రీడలకు కేటాయించారు. మిగిలిన ప్రదేశాలలో మొక్కలను విస్తృతంగా పెంచుతున్నారు. హరితహారంలో భాగంగా పాఠశాల ఆవరణలో రెండు సంవత్సరాల నుంచి 300 మొక్కలను పెంచుతున్నారు. నీలిమ అనే ఉపాధ్యాయురాలు నందివర్ధనం, మందారం, అనార్కలి, బంతి వంటి పూల మొక్కలను నాటారు. ఉపాధ్యాయుడు రాజగోపాల్ హరితదళం ఏర్పాటు చేసి మొక్కల సంరక్షణ బాధ్యత చేపడుతున్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జనార్దన్‌రావు మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ మొక్కలకు కావాల్సిన ఎరువులు వేస్తూ, వాటి కొమ్మలను కోస్తూ కాపాడుతున్నారు. పాఠశాలపై మమకారంతో సర్పంచ్ మద్దెల ఆనంద్ సొంత ఖర్చులతో పాఠశాలకు గేటు, బోర్డు ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయుడు జయసింహారావు ఒక్కో విద్యార్థికి ఒక మొక్క చొప్పున సంరక్షణ బాధ్యతలను అప్పగించారు.

ఆదర్శంగా రంగపేట ప్రభుత్వ పాఠశాల


ప్రకృతి ఒడిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు


పచ్చదనంతో నిండుకున్న పాఠశాల

బాధ్యతగా మొక్కల పెంపకం..

ఎన్. జయసింహారావు, ప్రధానోపాధ్యాయుడు, రంగపేట



పాఠశాలలో మొక్కలు పెంచే బాధ్యతను కలిసికట్టుగా తీసుకున్నాం. మొక్కలు ఏపుగా పెరిగి పాఠశాలలో ప్రశాంతత వాతావరణం నెలకొంది. విద్యార్థులు చదువుపై ఏకాగ్రత కనబరుస్తున్నారు. పదోతరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాం.

ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం

మద్దెల ఆనంద్, సర్పంచ్, రంగపేట



పాఠశాలలో మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం. వేసవిలో మొక్కలు చనిపోకుండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బోర్‌వెల్‌తో నీరు అందిస్తున్నాం. పశువుల నుంచి మొక్కలను రక్షించేందుకు పాఠశాలకు గేటు ఏర్పాటు చేశాం. పచ్చని వాతావరణం ఆహ్లాదాన్నిస్తోంది.

సెప్టెంబరు 1వతేదీని విద్రోహ దినంగా పాటించాలి

జగిత్యాల అర్బన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో డీఈవో వెంకటేశ్వర్లుతో ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెన్షన్ విద్రోహ దినం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబరు 1న ఉపాధ్యాయులందరూ నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలపాలన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే మహా ధర్నాకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. పెన్షన్ 'భిక్ష కాదు, ఉద్యోగి హక్కు' అని సుప్రీం కోర్టు పేర్కొన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్‌ను రద్దు చేశాయన్నారు. పీఎస్‌తో ఉద్యోగులకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదని, సీపీఎస్‌ను రద్దు చేసే అవకాశం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలన్నీ పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఎస్ రద్దు చేసే వరకు ఉద్యమం దశలవారీగా కొనసాగుతుందన్నారు. ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజేష్, డాక్టర్ శ్రీనివాస్, సత్తయ్య, ఖాజా పరిదోద్దీన్ జావిద్, రాంరెడ్డి, రవీందర్‌రెడ్డి, కౌశిక్ కుమార్, శంకర్‌బాబు, రవీందర్, జుల్ఫికర్ అలీ పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీఈవో వెంకటేశ్వర్లు

మున్నూరు కాపు యువజన సంఘం ఎన్నిక

జగిత్యాల టౌన్: జగిత్యాల పట్టణ బీట్ బజార్ తెలంగాణ మున్నూరుకాపు యువజన సంఘాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా సమిండ్ల చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా బండారి విజయ్, ఉపాధ్యక్షులుగా వరద శ్రీనివాస్, చిక్కుల హరికృష్ణ, కోశాధికారిగా కొక్కుల నవీన్, సంయుక్త కార్యదర్శిగా నీలి రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాదాసు వంశీ, కార్యవర్గ సభ్యులు గా గడుసు రాకేష్, యాటం శ్రీధర్, కొక్కుల రాజేష్, వరద శ్రీకాంత్, ఉప్పు సాయి, శీలం రమేష్, బంగుటవు రాజగోపాల్, శీలం రాజు ఎన్నికయ్యారు. హరి అశోక్ కుమార్, న్యాలెం గంగారాం, సమిండ్ల కిషన్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

ఉచిత యోగా తరగతులు

జగిత్యాల రూరల్: భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ పతంజలి యోగా సమితి రాందేవ్‌బాబా ఆధ్వర్యంలో మోరపల్లి గ్రామంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 22వ తేదీ నుంచి ప్రతీరోజు ఉదయం 6గంటల నుంచి 7వరకు ఉచిత యోగా శిక్షణ తరగతులు ప్రారంభం అవుతాయని జిల్లా యోగా ప్రచారక్ కస్తూరా రాజన్న తెలిపారు. సర్పంచ్ మహిపాల్ రెడ్డి, హెచ్ఎంలు మురళీ మనోహర్‌చారి, బానుమూర్తి పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం కార్యవర్గం

రాయికల్: రాయికల్ మండలం అల్లీపూర్‌లోని మార్కండేయ పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిరిపురం శ్రీహరి, ఉపాధ్యక్షుడిగా మోర రవికిరణ్, ప్రధాన కార్యదర్శిగా నామని లక్ష్మీనర్సయ్య, సంయుక్త కార్యదర్శిగా పోతు సత్యనారాయణ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు దీకొండ రాజనర్సు, బొమ్మకంటి ధర్మపురి, మోర వెంకటేశ్వర్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సారంగాపూర్: రేచపల్లి గ్రామంలోని మ్యాదారం తండాకు చెందిన భూక్య గణపతి(60) మూడురోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులైన జడ్పీటీసీ భూక్య సరళసురేందర్ నాయక్‌ను ఆదివారం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పరామర్శించారు. వైస్ ఎంపీపీ కొండ్ర రాంచందర్ రెడ్డి, సర్పంచ్ భూక్య లావణ్యగంగాధర్, కో ఆప్షన్ సభ్యులు ఎండీ. ఇబ్రహీం, గుడిసె జితేందర్, రాయికల్ జడ్పీటీసీ గోపిమాధవి, బేతి పూర్ణచందర్ రెడ్డి, మసర్తి రమేష్, ప్రసాద్ గౌడ్, తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

బీర్‌పూర్‌లో 31.4 మి.మీ వర్షపాతం

బీర్‌పూర్: మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షం 31.4 మిల్లీ మీటర్లుగా నమోదైనట్లు అధికారులు తెలిపారు. కురిసిన వర్షానికి ఆయా గ్రామాలలోని కుంటలు, చెరువులకు వరద నీరు వచ్చి చేరుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సాక్షరభారత్ పరీక్షలు

సారంగాపూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న సాక్షరభారత్ కేంద్రాల ఆధ్వర్యంలో వయోజనులను, మధ్యలో బడిమానేసిన వారికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏంసీవో గంగాధర్, సాక్షరభారత్ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం నిర్మాణపు స్థలం పరిశీలన

బీర్‌పూర్: కొల్వాయిలోని హామ్లెట్ గ్రామం చిన్నకొల్వాయిలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించిన ఇళ్ల స్థలాలను ఆదివారం ఎస్పీ అనంతశర్మ పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూం నిర్మాణంలో చిన్నకొల్వాయికి చెందిన 17మందికి ఇళ్ల నిర్మించేందుకు లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ విషయంలో కొల్వాయి గ్రామస్థులకు చిన్నకొల్వాయి గిరిజనులకు మధ్య వివాదం చోటు చేసుకున్న విషయమై ఇరువర్గాలకు నచ్చచెప్పి గొడవను సర్దుమనిగింపజేశారు. ఆయన వెంట జగిత్యాల రూరల్ సీఐ శ్రీనివాస్ చౌదరి, ఎస్సై ఆరోగ్యం, పీఆర్‌పీఈ రాజమల్లయ్య, వీఆర్‌వో సంజీవ్, లబ్ధిదారులు ఉన్నారు.

పాపులర్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

జగిత్యాల టౌన్: జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో 'శాంతి మానవత్వం, సామరస్యం కోసం కలిసి పోరాడదాం' అనే అంశంపై ర్యాలీ నిర్వహించారు.అనంతరం రాష్ట్ర కోశాధికారి షేక్ సాజిద్ మాట్లాడారు. ర్యాలీ సందర్భంగా కొంత మంది కార్యకర్తలు బీజేపీ డౌన్ డౌన్ అనడంతో స్థానిక నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా వైస్ చైర్మన్ సిరాజొద్దీన్ మన్సూర్, వెన్న సురేష్, అజ్గర్‌ఖాన్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మేడిపల్లి: ఈ నెల 27,28 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే దళిత శోషన్ ముక్తి మంచ్ సభను విజయవంతం చేయాలని కుల వివక్ష పోరాట సమితి జిల్లా కన్వీనర్ కాయితి శంకర్ కోరారు. మేడిపల్లి మండలంలోని కట్లకుంటలో సభ సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. దేశంలో దళిత మైనార్టీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా సమావేశం జరుగుతోందన్నారు. ఎన్నికల వేళ ప్రభుత్వం దళితులకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.విజయనంద్, రాములు,శ్రీకాంత్, వెంకటాద్రి, అజయ్, వర్ధన్ పాల్గొన్నారు.

సాక్షరభారత్ ఆధ్వర్యంలో పరీక్షలు


పరీక్ష రాస్తున్న అభ్యాసకులు

జగిత్యాల రూరల్: జగిత్యాల మండలంలోని 31గ్రామపంచాయతీల్లో సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో ఆదివారం నేషనల్ లిటరసీ మిషన్ న్యూఢిల్లీ వారి ఎన్ఐవోఎస్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కూల్) ప్రాథమిక అక్షరాస్య పరీక్షలు నిర్వహించారు. 300మంది మహిళా అభ్యాసకులు పేర్లు నమోదు చేసుకోగా 289 మహిళలు పరీక్షకు హాజరయ్యారు. ఎంపీడీవో శ్రీలత రెడ్డి, మండల కోఆర్డినేటర్ గోపాల్ తదితర గ్రామాల్లో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కోఆర్డినేటర్లు, అభ్యాసకులు పాల్గొన్నారు.

రైతు బజార్ ఉపయోగంలోకి వచ్చేనా..?

- నిరుపయోగంగా మారినా పట్టించుకోని పాలకులు
- రహదారులపైనే కూరగాయల విక్రయాలు
- ఇబ్బందుల్లో విక్రయదారులు, ప్రజలు

కోరుట్ల: రూ. 25 లక్షలతో సుమారు పదిహేనేళ్ల క్రితం నిర్మించిన రైతు బజార్ నిరుపయోగంగా మారింది. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా కూరగాయల విక్రయదారులు, పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. పట్టణంలో గల జనా భాకు అనుగుణంగా రైతు బజార్‌లను ఏర్పాటు చేయ డంలో ప్రజాప్రతినిధులు విఫలమైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణ జనాభాకు అనుగుణంగా నాలుగు రైతు బజార్‌లను ఏర్పాటు చేయాల్సి ఉంది. సుమారు గత పదిహేనేళ్ల క్రితం నిర్మించిన రైతు బ జార్‌ను ప్రారంభించినప్పటికీ వినియోగానికి ఎలాంటి


రోడ్లపైనే జరుగుతున్న విక్రయాలు

ఆచరణకు నోచుకోవడం లేదు. దీంతో ఆయా గ్రామాల నుంచి వచ్చే కూరగాయల విక్రయదారులు రహదారుల పక్కనే విక్రయించుకోవాల్సి వస్తోంది. ప్రధానంగా పట్టణంలోని గడిబురుజు ప్రాంతంలో పలు గ్రామాల నుంచి వచ్చే రైతులు రోడ్లపైనే కూర గాయలను విక్రయిస్తుంటారు. వచ్చీ పోయే వాహ నాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణం లోని నంది చౌరస్తా ప్రాంతంలో మార్కెట్ వ్యాపా


నిరుపయోగంగా రైతుబజార్

రులు కూరగాయల విక్రయాలు నిర్వహిస్తుంటారు. పలు దఫాల్లో అధికారులు రైతు బజార్ వినియోగం లోకి తీసుకురావడానికి ప్రయత్నించినప్పటికీ ఆచరణ కు మాత్రం నోచుకోలేదు. కాగా ప్రతీ బుధవారం వార సంత కోరుట్ల - వేములవాడ రహదారిపైనే నిర్వహి స్తుండడంతో రహదారిపై ట్రాఫిక్ సమస్య తీవ్రంగా బాధిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాల్సిన అవసరముంది.

అధికారులు స్పందించాలి...



పదిహేనేళ్లుగా నిరుపయోగంగా మారిన రైతు బజార్‌ను ఉపయోగంలోకి తేవాల్సిన అవసరముంది. పట్టణంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో రహదారులపైనే రైతులు కూరగాయలను విక్రయించుకోవాల్సి వస్తోంది. దీంతో వినియోగదారులు, కూరగాయల విక్రయదారులూ కష్టాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కారంపై దృష్టి సారించాలి.

- కటుకం గణేశ్, పట్టణ వాసి, కోరుట్ల

సమస్యను పరిష్కరిస్తాం...



పట్టణంలోని రైతు బజార్‌ను ఉపయోగంలోకి తేవడానికి అవసరమైన చర్యలు చేపడుతాం. ప్రస్తుతం కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డులో మరో రైతు బజార్‌ను ఏర్పాటు చేసే యోచ నలో ఉన్నాం. ఇందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సైతం పంపించాం. ప్రభుత్వ అనుమతి రాగానే పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపడుతాం.

- వాణిరెడ్డి, మున్సిపల్ కమిషనర్, కోరుట్ల

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి


వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

కోరుట్ల: భారత మాజీ ప్రధానీ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పలువురికి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఏఆర్ అక్బర్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా రాజీవ్‌గాంధీ ప్రజలకు ఎనలేని సేవలను అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో పూర్వ వైభవం రానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎగ్యారపు మురళీ, భూమా సాయన్న, దామ కొండయ్య, చిట్యాల అశోక్, వినయ్, సోయెబ్, ఫైజల్ ఎరాజ్, తిరుపతి, సమి, నవాబ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని పోతారంలో ఆదివారం మాజీ ప్రధానీ రాజీవ్‌గాంధీ జయంతి ఉత్సవాలు ఎన్ఎస్ యూఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, తొట్ల పవన్, చిలువేరి రవి, మధు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన వినాయక విగ్రహాల తరలింపు

కోరుట్ల: ఈ నెల 25వ తేదీన వినాయక చవితిని పురస్క రించుకొని పట్టణం మీదుగా వినాయక విగ్రహాల తరలింపు ప్రారంభమైంది. కోరుట్ల పట్టణంలో వినాయక విగ్రహాల తయారీ కేంద్రాలు పదుల సంఖ్యలో ఉండడం తో పలు ప్రాం తాలకు చెందిన వినాయక మండ ప నిర్వాహకులు విగ్రహాల తరలింపును ప్రారంభించా రు. కోరుట్ల పట్టణం మీదుగా జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్, కరీంనగర్ జిల్లా తదితర ప్రాంతాలకు ప్రత్యేక వాహనాల ద్వారా వినాయక విగ్రహా లను తరలిస్తున్నారు. దీంతో పట్టణంలో వినాయక విగ్రహాల తరలింపు శోభ ప్రారంభమైంది. నిర్వాహకులు బైక్ ర్యాలీలు, డప్పు చప్పుళ్ల మధ్య వినాయక విగ్రహాలను తరలిస్తున్నారు.


ర్యాలీగా వస్తున్న నిర్వాహకులు


కోరుట్ల శివారులో తరలుతున్న భారీ వినాయకుడు

జీఎస్టీతో సామాన్యులపై అధిక భారం...

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు

కోరుట్ల: సామాన్యుల నడ్డి విరిచేందుకే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని అమలు చేస్తోందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో 'జీఎస్టీ ఎవరి కోసం అన్న అంశంపై ప్రత్యేక సమా వేశాన్ని నిర్వహించారు. అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. 2010లో జీఎస్టీపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్చ పెడితే అప్పుడు బీజేపీ నేతలు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేశారు. జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఎండీ మౌలానా, మార్గం రాజలింగం, చెన్న విశ్వనాథం, రాధా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బట్టల వర్తక సంఘం కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల: కోరుట్ల పట్టణ బట్టల వర్తక సంఘం నూతన కార్య వర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి గజెల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో అధ్యక్షుడిగా బాలె నర్సయ్య, ప్రధాన కార్య దర్శిగా బీమనాతి నరేశ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా చింతకింది హరిప్రసాద్, కోశాధికారిగా అల్లె భూమేశ్వర్, సహాయ కార్యదర్శిగా సామల్ల రాజేశం, కార్యవర్గ సభ్యులుగా గుంటుక విజయ్‌కుమార్, పాత్రల నరేశ్, చింత శ్రీనివాస్, నల్ల మధులను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు ప్రకటించారు. కాగా వీరి ఎన్నిక పట్ల నాయకులు గుం టుక చంద్రశేఖర్, గోనె ప్రసాద్, చింతకింది హరికుమార్, బీమనాతి శుభశేఖర్, గుండేటి రాజనాగభూషణం, గజెల్లి రాజేంద్రప్రసాద్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా వెంకటేశ్వర మూర్తి

కోరుట్ల: కోరుట్ల పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడిగా తిరునగిరి వెంకటేశ్వర మూర్తి, గౌరవ అధ్యక్షుడిగా వన తడుపుల మురళీని ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు ఆదివారం ప్రకటించారు. సభ్యులుగా పొయికారి రవీందర్, కైలాస నాగేశ్వర్‌రావు, గాజెంకి శివరాజం, చిద్రాల రాము, హన్మాన ప్రసాద్, కావర్ల శంకరయ్య, గడ్డం రాజేంద్ర ప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

నేడు తాజా మాజీ సర్పంచుల సమావేశం

మల్లాపూర్: ఈ నెల 21 న మండల కేంద్రంలో తాజా, మాజీ సర్పంచుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సంఘ ప్రతినిధి నడికుడ మాజీ సర్పంచు ముద్దం రాజేందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జరగనున్న సమావేశానికి తాజా, మాజీ సర్పంచులు హాజరకావాలన్నారు.

ఎల్ఈడీ బల్బులతో బహుళ ప్రయోజనాలు

మెట్‌పల్లి: ఎల్ఈడీ బల్బుల వినియోగంతో బహుళ ప్రయోజ నాలు అందుతాయని వెంకట్రావుపేట సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో ఎల్ఈడీ బల్బుల బిగింపు పనులను ఆయన ప్రారం భించారు. జాతీయ రహదారి సమీపంలో 16 ఎల్ఈడీ బల్బులు, ఫ్లైమస్ లైట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి'

కోరుట్ల: పట్టణంలో దోమల నివారణకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుట్ల ప్రేరణ యూత్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తిరునగిరి రమణ, డీవన్ చారీ, పండిత్ మహేశ్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతుండడం వల్ల జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. జనవాసాల్లో సంచరిస్తున్న పందులను శివారు ప్రాంతాల్లోకి తరలించాలని కోరారు.

ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడిగా ఎండీ సనావోద్దిన్

కోరుట్ల: కోరుట్ల పట్టణంలోని ఐబీ కాలనీ ఫ్రెండ్స్ వినాయక నవరాత్రోత్సవ కమిటీ నూతన కన్వీనర్‌గా నల్ల నాగరాజు, కోకన్వీ నర్‌గా వీ ప్రసాద్, ప్రశాంత్, దినేశ్‌లను ఎన్నుకున్నట్లు యూత్ అధ్యక్షుడుగా ఎండీ సనావోద్దిన్, ప్రధాన కార్యదర్శులు ఎండీ ఫసియోద్దిన్, ఇలుటపు నవీన్‌కుమార్‌లు ఆదివారం ప్రకటించారు. కోశాధికారిగా చెన్న సాయికిరణ్, కార్యదర్శులుగా రాజనర్సయ్య, శివ, నవీన్, రాణా, విజయ్, సంజీవ్, సభ్యులుగా రంజిత్, ప్రశాం త్, రాకేశ్, ప్రసాద్, సాయిదినేశ్, వెంకటేశ్ తదితరులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. వీరి నియామకం పట్ల నాయకులు షఫీ, నయీం, ప్రసాద్, రమేష్, ఇలియాస్, సులే మాన్, రాజేశ్, సంతోష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

నవరాత్రోత్సవాల్లో అల్లర్లు సృష్టిస్తే కేసులు

కథలాపూర్: గణపతి నవరాత్రోత్సవాల్లో అల్లర్లు సృష్టిస్తే వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ ఆరిఫ్ అలీఖాన్ హెచ్చ రించారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ లో మాట్లాడారు యువజన, కుల సంఘా లతో ప్రత్యేక సమావేశం నిర్వహించను న్నట్లు తెలిపారు.

ప్రశాంతంగా ఎన్ఐఓఎస్ పరీక్షలు

కథలాపూర్: మండలంలోని 18 గ్రామాల్లో ఎన్ఐఓఎస్ పరీక్షలు ఆదివారం ఘనంగా జరిగాయి. సాక్షర భారత్ కేంద్రా ల్లో అభ్యాసకులు పరీక్షలు రాశారు. 180 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చే యాలనే లక్ష్యం మేరకు పరీక్షలు నిర్వ హిం చారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేట ర్ మురళీ, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

కోరుట్లరూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఎన్ఐఓఎస్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. సాక్షర భారత్ ఆధ్వర్యంలో పదిహేను గ్రామాల్లో 150 మం ది అభ్యర్థులు పరీక్షలకు హాజర య్యారు. పరీక్షలను ఎంపీడీఓ సంతోష్ కుమార్, సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ ప్రసా ద్ పరీక్షలను పర్యవేక్షించారు.

మొక్కలు నాటిన అధికారులు

కోరుట్లరూరల్: మండలంలోని పైడిమ డుగు గ్రామంలో ఆదివారం ఎంపీడీఓ సంతోష్‌కుమార్‌తో పాటు పలువురు ఉద్యో గులు, సిబ్బంది మొక్కలు నాటారు. హరిత హారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీటిని పోశారు. అదే విధంగా మాదా పూర్‌లో పలువురికి మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు ఉద్యో గులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి బాటలు..

● 1.33 కోట్లతో ఆయుష్ భవన నిర్మాణం
● 'ఆంధ్రజ్యోతి'తో ఎంపీ బి వినోద్ కుమార్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

కరీంనగర్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు బాటలు వేస్తున్నామని, విద్యా, వైద్య, పరిశ్రమల రంగాల ద్వారా జిల్లా ప్రగతిని సాకారం చేస్తామని ఇందుకోసం ప్రణాళికను రూపొందించడమే కాకుండా దాని అమలు దిశగా చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ ఎంపీ బి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమ సాధన కోసం ఎలా పనిచేశామో నేడు అభివృద్ధి కోసం అలాగే కృషి చేస్తున్నామని చెప్పారు. కరీంనగర్ జిల్లాను సర్వతోముఖాభివృద్ధి సాధించే దిశగా నడిపిస్తామని అన్నారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఆయుష్ కేంద్రాన్ని రాంనగర్‌లో ఉన్న పాత దూరదర్శన్ ఆవరణలోకి తరలించనున్నామని చెప్పారు. ఇక్కడ ఆయుష్ భవన నిర్మాణం కోసం 1.33 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపించగా ప్రస్తుతం ఫైనాన్స్ శాఖ వద్ద ఫైలు ఉందని, త్వరలోనే ఈ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో గైనకాలజీ విభాగంలో డీఎన్‌బీ(పీజీ) కోర్సులు చేపట్టనున్నారని అన్నారు. 12 నుంచి 18 సీట్లు ఈ ఆసుపత్రికి కేటాయించేలా ప్రతిపాదనలు పంపించామని అన్నారు.

● ఐటీ పార్క్‌లో పరిశ్రమల కోసం త్వరలో అమెరికాకు

మానేరు రివర్ ఫ్రంట్ వద్ద ఐటీ టవర్ నిర్మాణం చేసి ఇంకుబేషన్ సెంటర్‌ను నెలకొల్పనున్నామని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్లతో ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిందని ఎంపీ అన్నారు. త్వరలోనే తాను, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కె తారకరామారావు, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అమెరికా వెళ్లి ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను ఆహ్వానించనున్నామని అన్నారు.

● రుక్మాపూర్‌లో వ్యవసాయానుబంధ పరిశ్రమలు

రుక్మాపూర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలంలో మొక్కజొన్న, వరి, పండ్ల ఆధారిత పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, ఇక్కడ పలు వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పడానికి అవకాశాలున్నందున కేంద్రం నుంచి కూడా నిధుల మంజూరుకి ప్రయత్నం చేస్తున్నామని ఎంపీ వివరించారు. ఎల్ఎండీలోగల కేంద్రీయ విద్యాలయంలో ఈ సంవత్సరం నుంచే 11వ తరగతిలో విద్యాబోధన ప్రారంభించనున్నారని, పాఠశాలలోగల ఉపాధ్యాయుల ఖాళీలన్నింటిని త్వరలో భర్తీ చేస్తారని చెప్పారు.

● కరీంనగర్ డెయిరీ విస్తరణ

కరీంనగర్ డెయిరీని విస్తరిస్తూ నర్మాల వద్ద కొత్తగా దీని శాఖను ప్రారంభించనున్నామని అన్నారు. ఇందుకోసం 20 ఎకరాల స్థలాన్ని కూడా ఎంపిక చేస్తున్నామని, ఈ శాఖ ద్వారా కరీంనగర్ పాత జిల్లా పరిధిలోనే కాకుండా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కూడా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందన్నారు.

● సిరిసిల్ల అపెరల్ పార్కులో బ్రాండెడ్ కంపెనీలు

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అపెరల్ పార్కుకు త్వరలో శంకుస్థాపన జరగనున్నదని వినోద్‌కుమార్ చెప్పారు. రెడీమేడ్ దుస్తుల తయారీని చేపట్టేందుకు బ్రాండెడ్ కంపెనీలను ఇక్కడికి రప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామని అందులో భాగంగానే తాను, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సెప్టెంబర్ మొదటి వారంలో ముంబాయి వెళ్తున్నామని, అక్కడ ఈ కంపెనీల వారితో సమావేశం ఏర్పాటు చేసి పెట్టుబడుల విషయమై చర్చించనున్నామన్నారు.



కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్

ఇక్కడ పాలసేకరణ చేయడంతోపాటు విక్రయాలను కూడా విస్తరించే అవకాశం కలుగుతుందని ఎంపీ అన్నారు.

● నర్మాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

నర్మాల ప్రాజెక్టు వద్దనే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను కూడా త్వరలో ప్రారంభించేందుకు ఐటీశాఖ మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నారని, మామిడి, జామ, సీతాఫలాలతో ఇక్కడ జ్యూస్ తయారీ ఇతర ఉత్పత్తుల తయారీ కోసం పరిశ్రమలను నెలకొల్పనున్నారని అన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాలకు కేంద్రంగా ఉన్న కరీంనగర్ విద్యా, వైద్య, ఐటీ రంగాల్లో అభివృద్ధి చెందే దిశగా తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారిస్తున్నదని, ఎంపీగా తన నియోజకవర్గ పరిధిలో ఈ అభివృద్ధిని సాధించడంతోపాటు పాత కరీంనగర్ జిల్లా అంతటా అభివృద్ధి కార్యక్రమాలు విస్తరించేలా తాను తోడ్పాటునందిస్తానన్నారు. ఏ జిల్లాకు వెళ్లినా 15, 20 కిలో మీటర్ల దూరంలోనే మరో జిల్లా ప్రారంభమవుతుందని దీంతో జిల్లాలు వేరనే భావనే లేకుండా ప్రజలందరు ఎక్కడ అభివృద్ధి జరిగినా వాటి ఫలితాలను అనుభవించడానికి ఆయా కార్యక్రమాలను ఆహ్వానిస్తారని వివరించారు.

బాల భీముడు..



ప్రభుత్వాసుపత్రిలో జన్మించిన 4.5కిలో బాలభీముడు

కళ్యాణ్‌నగర్: గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో ఆదివారం ఓ ఛోటాభీమ్ జన్మించాడు. తుమ్మ మహేశ్వరి ప్రసవం కోసం గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి రాగా వైద్యులు సాధారణ ప్రసూతి నిర్వహించారు. ఆమె 4.5కిలోల బరువున్న బాబుకు జన్మనిచ్చింది. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం బడ్డిగూడెంకు చెందిన మహేశ్వరి, సతీష్ దంపతులు చెన్నూర్‌లో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. గతంలో వీరికి ఇద్దరు ఆడ పిల్లలున్నారు.

మూడవ కాన్పు కోసం గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి రాగా ఆసుపత్రి సూపరింటెండెంట్ సూర్యశ్రీ ఆధ్వర్యంలో డాక్టర్ చంద్రశేఖర్, పద్మ, నర్సు సరోజ మహేశ్వరికి సాధారణ ప్రసవం చేశారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.

'ప్రజాస్వామిక తెలంగాణ ప్రజల ఆకాంక్ష'



ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ ఖాసీం

పెద్దపల్లి కల్చరల్: ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుతోపాటు ప్రజాస్వామిక తెలంగాణ ఏర్పాటు ప్రజల ఆకాంక్ష అని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, నడుస్తున్న తెలంగాణ ఎడిటర్ ప్రొఫెసర్ కాశీం అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్‌కె గార్డెన్‌లో ఆదివారం మొదలైన తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర స్థాయి రెండు రోజుల శి క్షణ తరగతుల్లో భాగంగా మొదటి రోజు తరగతుల్లో ప్రధాన వక్తగా హాజరై ప్రజాస్వామిక తెలంగాణ అనే అంశంపై మాట్లాడారు. భారత దేశంలో 40 కోట్ల మంది అసంఘటిత కార్మికులు ఉన్నారని వీరంతా వ్య వసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభంతో వల సబతుకులు మొదలయి అసంఘటిత కార్మికులుగా మారారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తొలి దశలో జరిగిన విప్లవోద్యమాలన్ని భూస్వాములకు వ్యాపారస్థులకు మధ్య జరిగినవేనని చైనా, అమెరికా, ఇంగ్లాండ్, యూరప్‌లలను జరిగిన పోరాటాలు కూడా అంతేనని కాలక్రమంలో కార్మికరంగ ఉద్యమాలు మొదలయ్యాయని పేర్కొన్నారు. విప్లవాలకు కార్మికులు నాయకత్వం వహించినప్పుడు మనం కోరుకున్న ప్రజాస్వామిక తెలంగాణ సిద్ధిస్తుందన్నారు. 1969లోని తెలంగాణ ఉద్యమం 1972లో జై ఆంధ్ర ఉద్యమం, తెలంగాణ ప్రజాచైతన్యయాత్ర, నేటి తెలంగాణ ఏర్పాటుకు కారణం అన్నారు. తెలంగాణ జనసభ ఈ విషయంలో గొప్ప కృషి చేసి ఆకుల భూమయ్య లాంటి ఉద్యమకారున్ని, బెల్లి లలిత లాంటి ప్రజా గాయకుల్ని కోల్పోయిందన్నారు.

● మతోన్మాదులను ఎండకట్టాల్సిన అవసరం ఉంది కేయూ ప్రొఫెసర్ కాత్యాయిని విద్మహే

కార్మికులు పెట్టుబడిదారి వర్గాలపై పాలకులపై ఐక్యపోరాటాలు చేసినప్పుడే మతోన్మాద రాజకీయాలను ఎండగట్టవచ్చని కేయూ ప్రొఫెసర్ కాత్యాయిని విద్మహే అన్నారు. టాక్స్ రెండు రోజుల శిక్షణ తరగతుల్లో ప్రారంభోపన్యాసం చేస్తూ పలు అంశాపై సుదీర్ఘ ప్రసంగాన్ని అందించారు. భారత దేశంలో కార్మికవర్గంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట టీఎకెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బంటు శ్రీను ఎర్రజెండాను ఆవిష్కరించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సగౌడ్ సంధానకర్తగా వ్యవహరించారు. ఈ తరగతుల్లో నాయకులు సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

కార్గిల్ లేక్‌లో పడి బాలుడి మృతి

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పట్టణంలో కార్గిల్ లేక్‌లో పడి కుర్ర సందీప్(8) అనే బాలుడు ఆదివారం మృతి చెందాడు. కరీంనగర్ పట్టణానికి చెందిన శ్రీనివాస్ లలిత దంపతులకు కుమారుడు, కూతురు ఉన్నారు. పట్టణంలోని సాయినగర్‌లో ఉన్న శ్రీనివాస్ సోదరి కుమారుడి వివాహం కోసం ఈ నెల 16న శ్రీనివాస్ తన భార్య పిల్లలతో కలిసి సిరిసిల్లకు వచ్చాడు. అందరూ పెళ్లి వేడుకల్లో నిమగ్నమై ఉండగా శనివారం ఉదయం సందీప్ ఆడుకుంటూ వెళ్లిపోయాడు. సాయంత్రం వరకు సందీప్ కనిపించకపోవడంతో కుటుంబీకులు ఆందోళనకు గురయ్యారు. తెలిసిన చోటల్లా గాలించినా సందీప్ అచూకీ లభించలేదు. ఈ క్రమంలో ఇంటి వెనకనే ఉన్న కార్గిల్ లేక్‌లో ఆదివారం సాయంత్రం సందీప్ మృతదేహం పైకి తేలడంతో



సందీప్ మృతదేహం

చూసిన ప్రజలు పోలీసులతో పాటు వెతుకుతున్న వారికి సమాచారం అందించారు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసికొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురవుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఘనంగా రుద్రహవనం

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవీధిలో ఉన్న శ్రీరామ మందిరంలో ఆదివారం జగిత్యాల అఖిల బ్రాహ్మణ అర్చక సేవాసంఘం ఆధ్వర్యంలో రుద్రహవనం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా హరిహర ఆలయంలో పరమశివునికి నిత్యాభిషేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. శ్రావణమాసం ముగుస్తుండడంతో జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ శ్రీరామ మందిరంలో వేదపండితులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతచారి, ప్రసాద్‌శర్మ, గోపాలక్రిష్ణ, విశ్వనాథశర్మ, రాజేంద్రశర్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా సురేందర్

జగిత్యాల రూరల్: విద్యార్థులకు బోధనోపకరణాల పరికరాలు, సైన్స్ ప్రయోగాలు, కృత్యాధార బోధన వ్యర్థాలతో వినూత్న ప్రయోగాలు అందిస్తూ గుర్తింపు పొందిన జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు కందుకూరి సురేందర్ జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక య్యారు. జగిత్యాలలోని విద్యానగర్‌కు చెందిన కందుకూరి సురేందర్ విద్యార్థులకు విద్యారం గంలో విశిష్ట సేవలను అందిస్తున్నారు. 2009లో రాష్ట్ర స్థాయి అవార్డు స్వీకరించారు. సెప్టెంబరు 5న రాష్ట్రపతి చేతులమీదుగా ఢిల్లీలో అవార్డును అందుకోనున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ స్థాయి అవార్డుకు ఎంపి కైన సురేంధర్‌ను డీవో వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం మురళీ మనోహర్‌చారి, శ్రీనివాసమూర్తి, సర్పంచ్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ సునితమోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాజేశ్వర్‌రావు, నాయకులు కొక్కుల గణేష్, ఎన్నం కిషన్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, ఎంపీ నర్సింహారెడ్డి, జూపాక సుదర్శన్, బట్టు కిరణ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

కార్తీక్ ఇంటర్నేషనల్‌కు భారత ప్రభుత్వ లైసెన్స్

జగిత్యాల టౌన్: జగిత్యాల జిల్లా కేంద్రంలోని కార్తీక్ ఇంటర్నేషనల్ భారత ప్రభుత్వం జారీ చేసిన లైసెన్స్ ఉందని సంస్థ యాజమాని తంగెళ్ల గంగారాం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల సంస్థ యువకులకు గల్ఫ్‌లో ఉపాధి కోసం ఇంటర్వ్యూలను నిర్వహించిందని కొంత మంది లైసెన్స్ లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. పూర్తి వివరాలతో సంస్థకు సంబంధించిన అన్ని పత్రాలను పోలీసులకుఅందజేసినట్లు పేర్కొన్నారు. 10 సంవత్సరాలుగా విదేశీ ఉద్యోగ నిర్వహణను సంస్థ నడిపిస్తోందని, అనుమతి లేని ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని కోరారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



జగిత్యాల పట్టణంలో నివాళి అర్పిస్తున్న నాయకులు



రాయికల్‌లో పాలు, పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



మేడిపల్లిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జగిత్యాల టౌన్: దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతిని పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జగిత్యాల బల్దియా ఛైర్‌పర్సన్ విజయలక్ష్మిదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు. జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు ముంజాల రఘువీర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నివాసం నుంచి రాజీవ్‌గాంధీ విగ్రహం వరకు కాంగ్రెస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బండ శంకర్, కొత్త మోహన్, సిరాజొద్దీన్ మన్సూర్, గిరి నాగభూషణం, గంగం మహేష్, తోట నరేష్, నక్క జీవన్, రియాజ్, గర్వందుల నరేష్‌గౌడ్, ముఖేష్‌కన్నా, బొల్లి శేఖర్, అంజి, రాజు, నేహాల్, శివక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాయికల్‌లో..

రాయికల్: రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొయ్యడి మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహేందర్‌గౌడ్, నాయకులు గోపి రాజరెడ్డి, ఎద్దండి దివాకర్, మ్యాకల రమేష్, ఏనుగు మల్లారెడ్డి, బాపురపు నర్సయ్య, శాఖీర్, మల్లారెడ్డి, మున్ను పాల్గొన్నారు.

మేడిపల్లిలో..

మేడిపల్లి: భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భూమారెడ్డి, శేఖర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, దాసరి శంకర్, లచ్చానాయక్, లక్ష్మీణ్, స్వామి గౌడ్, చారి, ప్రశాంత్, రజాఖ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామ పర్యటన

సారంగాపూర్: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తెలిపారు. రేచపల్లి గ్రామంలో గంగపుత్రల సంఘం భవనం ఆవరణలో వర్షం కురుస్తుండడంతో బురదమయంగా మారుతోందని, పోచమ్మ ఆలయం వద్ద నీరు లేక భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆదివారం ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గ్రామంలో పర్యటించి గంగపుత్రుల సంఘభవనం, పోచమ్మ ఆలయాన్ని పరిశీలించారు. సంఘం భవనంలో సీసీ నిర్మాణం, ఆలయం వద్ద బోర్ ఏర్పాటు చేస్తానని పనులను త్వరగా ప్రారంభించాలని కోఆప్షన్ సభ్యులు ఎండీ ఇబ్రహీంను కోరారు. అనంతరం మ్యాడారం తండాలో చెరువు మత్తడి పరిశీలించారు.



మత్తడి పైనుంచి దూకుతున్న నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

అనంతరం పొలాలకు వెళ్తున్న కూలీలతో మాట్లాడి వ్యవ సాయ పనుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. వైస్ ఎంపీపీ కోండ్ర రాంచందర్ రెడ్డి, మసర్తి రమేష్, ఇబ్రహీం, పూర్ణచందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ప్రసాద్ గౌడ్, రాజిరెడ్డి, జితేందర్ యాదవ్ పాల్గొన్నారు.

నర్సింహులపల్లిలో గోపాల కాలువలు

బీర్‌పూర్: మండలంలోని నర్సింహునిపల్లి గ్రామంలో ఆదివారం గోపాల కాలువల కార్యక్రమాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని హనుమాన్ ఆలయంలో గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. ఉట్టి వేడుకలను నిర్వహించారు. సర్పంచ్ చెరుపూరి నీరజ సుభాష్, ఉపసర్పంచ్ జుంజూరి శంకర్ పాల్గొన్నారు.

సాక్షరభారత్ ఆధ్వర్యంలో పరీక్ష

బీర్‌పూర్: మండలంలోని సాక్షరభారత్ అభ్యాసకులకు ఆదివారం విలేజీ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో రాత పరీక్షలు నిర్వహించారు. స్త్రీలు 182మంది, పురుషులు 32మంది పరీక్షలు రాశారు. సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏంసీవో గంగాధర్ పర్యవేక్షించారు. విలేజీ కోఆర్డినేటర్లు లక్ష్మణ్, నరేందర్, లింగయ్య ఉన్నారు.

వివాదాస్పదంగా మారిన డ్రైనేజీ నిర్మాణ పనులు



పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్, కాలనీవాసులు

జగిత్యాల టౌన్: జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణవాడలో నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులు వివాదాస్పదంగా మారాయి. స్థానికులు చేపడుతున్న పనులపై అసంతృప్తి వ్యక్తం చేయడంతో స్థానిక కౌన్సిలర్ ఆదివారం పనులను అడ్డుకున్నారు. మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా పట్టణంలోని 8వవార్డులో ఇటీవల పాతబస్టాండ్ నుంచి టవర్‌కు వెళ్లే రహదారిలో అక్రమ నిర్మాణాలను తొలగించారు. దీంతో డ్రైనేజీ పూర్తిగా మట్టితో కూరుకుపోయింది. చిన్నపాటి వర్షాలకే కాలనీ బురదమయంగా మారింది. గుర్తించిన బల్దియా అధికారులు రూ. 8లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు టెండర్ నిర్వహించింది. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రెండున్నర ఫీట్ల వెడల్పుతో, రెండు ఫీట్ల ఎత్తుతో డ్రైన్‌ను నిర్మించాల్సి ఉందని, కాంట్రాక్టర్ ఫిట్ వెడల్పుతో, రెండు ఫీట్ల ఎత్తుతో పనులను చేపట్టారని మండిపడ్డారు. అనంతరం కౌన్సిలర్ జయశ్రీ డ్రైనేజీ పనులను అడ్డుకొని అభ్యంతరం తెలిపారు. అగ్రిమెంట్ ప్రకారం పనులు లేవని, డీఈ అయూబ్‌ఖాన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ యాదగిరికి ఫిర్యాదు చేశారు. దీంతో డ్రైనేజీ పనులను ఆపివేశారు.

నేడు డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యూకేషన్ కార్యాలయం ముట్టడి

జగిత్యాల అర్బన్: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం హైదరబాద్‌లోని డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యూకేషన్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు పేర్కొన్నారు. జగిత్యాలలో సంఘం నాయకులు ఆదివారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గిరిమల్ల చిట్టిబాబు మాట్లాడారు. జీవో నెం.342కి విరుద్ధంగా వచ్చిన మెమో 26559ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు నకుమల్ల నర్సయ్య, నాయకులు మానుపాటి శ్రీనివాస్, ఆకు రాజు, బండారి రమేష్, జనార్దన్, లక్ష్మీనారాయణ, మురళి, గంగాధర్, రమేష్ పాల్గొన్నారు.

రాయికల్ అధికారులు

శివాజీ,ఎంపీడీవో	9912586929
చంద్రప్రకాశ్,తహసీల్దార్	9866991599
పుష్పలత, డిప్యూటీ తహసీల్దార్	9392149332
శివకృష్ణ,ఎస్సై	9440795143
శ్యాంసుందరాచారి,ఎంఈవో	9949096101
ఆనందం,ఆర్‌డబ్ల్యూఎస్,ఏఈ	9949300286
ప్రసాద్,పీఆర్,ఏఈ	9849668138
శ్రీనివాస చక్రవర్తి, ఐకేపీ ఏపీఎం	9959322202
అనీల్, ఉద్యాన అధికారి	8374449894
కొంరయ్య, ఏపీవో	7095515827
శ్రీనివాస్, వెద్యాధికారి	8978627395
మమత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్	9440839961
శ్రీనివాస్, ఏఈ ట్రాన్స్‌కో	9440811468
శ్రీనివాస్, పశువైద్యాధికారి	9966656629
భాస్కర్, ఇరిగేషన్ ఏఈ	9885444385
గంగరెడ్డి,ఎంసీవో	9959263265
శాఖీర్ అలీ, సూపరింటెండెంట్ ఎంపీడీవో కార్యాలయం	7093876699
శ్యాంసుందర్‌రావు,ఈవోపీఆర్డీ	9441357276
గంగాధర్, ఈవో	9000001876
నరేంధర్‌రావు, రేంజర్	9440810383
అనీల్,వ్యవసాయాధికారి	7288894125

సినిమా గైడ్



జగిత్యాల

బాలాజీ - ఫిదా
దుర్గరాజ కళా మందిర్ - దండుపాళ్యం-2
నటరాజ్ - జన జానకి నాయక
శ్రీ శ్రీనివాస - లై
శ్రీరామ- నేనే రాజు..నేనే మంత్రి

రాయికల్

రాజశ్రీ - పటేల్ సర్..
మహేశ్వరి - శమంతకమణి

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ,
నష్టపోవడానికీ కారణం
మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.



మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.



'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి





నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!


చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

చెప్పగలరా? : పాయసం
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE

వరప్రదాయినికి... అంకురార్పణ



ఉత్తర తెలంగాణలోని కరువు పరిస్థితులు, సముద్రం పాలవుతున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలని 1963 జూలై 26న ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి పునాది రాయి వేశారు. 1970లో ప్రాజెక్ట్ పూర్తయింది. 1978 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సాగునీరు అందింది. అనేక ఒడిదుడుకుల మధ్య ఇప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ తన ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. రెండు పంటలకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్ట్ ఒక్కోమారు ఒక్క పంటకు కూడా నీరందించలేని దుస్థితికి చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'పునర్జీవనం'తో ప్రాజెక్టు పూర్వ వైభవం సంతరించుకోనుంది.

- ఆంధ్రజ్యోతి, జగిత్యాల

- పునాది రాయి వేసిన ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ
- 18 లక్షల ఎకరాలకు సాగునీటి లక్ష్యం
- ఏడేళ్లకు పూర్తయిన ప్రాజెక్ట్ నిర్మాణం
- 1978లో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌గా నామకరణం చేసిన సీఎం చెన్నారెడ్డి



ప్రాజెక్ట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎన్టీఆర్ (ఫైల్)

54 ఏళ్ల క్రితం పునాది..

ఉత్తర తెలంగాణ రైతులకు వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పునాది పడి 54 ఏళ్లు అవుతోంది. ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు అన్న ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మాటలను నిజం చేస్తూ ఎంతో మంది కుటుంబాల్లో వెలుగులు నింపింది. నిజాం సర్కార్ చివరి దశలో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదనలు తయారు చేసినప్పటికీ అడుగు ముందుకు పడలేదు. 1951లో అప్పటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్రం అనుమతి కోరినప్పటికీ ఫలించలేదు. కరువు కోరల్లో ఉన్న ఉత్తర తెలంగాణకు సాగునీటి వనరులు మెరుగుపరచాలన్న రాష్ట్ర ప్రభుత్వ విన్నపంతో కేంద్రం సర్వే చేపట్టింది. పోచంపాడ్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. 1963, జూలై 26న అప్పటి భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మహారాష్ట్ర మీదుగా వచ్చే గోదావరి నదిపై బాల్కొండ మండలం పోచంపాడ్ సమీపంలో ఆనకట్ట నిర్మించారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలోని 18 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. 36 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, చేపల పెంపకానికి ఉపయోగపడే విధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి డిజైన్ చేశారు. ఏడు సంవత్సరాలకు 1970 జూన్‌లో ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయింది.

112 టీఎంసీలకు ప్రాజెక్ట్ డిజైన్

ప్రాజెక్ట్‌ను 112 టీఎంసీల సామర్థ్యం(1091 అడుగుల నీటిమట్టం)తో 175 చదరపు మైళ్ల విస్తీర్ణంతో నిర్మించారు. గోదావరి జన్మించిన నాసిక్ త్రయంబకేశ్వర్ నుంచి 365 మైళ్ల దూరంలో సముద్ర మట్టానికి 980 అడుగుల ఎత్తులో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు. వరద తాకిడిని తట్టుకునే విధంగా పెద్ద బండరాతి ప్రాంతంలో నిర్మాణం చేపట్టారు. ప్రారంభంలో రూ.40.10 కోట్ల అంచనాతో పనులు ప్రారంభం కాగా, ప్రాజెక్ట్ పూర్తయ్యేనాటికి రూ.1600 కోట్లు ఖర్చు అయింది. 1970జూన్ చివరి వారంలో ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి అయింది. 1978, నవంబర్ 5న అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చి శ్రీ కోదండ రామాలయం పక్కనే ఉండటంతో ప్రాజెక్ట్‌కు శ్రీరాంసాగర్‌గా నామకరణం చేశారు. దక్షిణం వైపు కాలువ ద్వారా కరీంనగర్, వరంగల్‌కు నీటి విడుదల జరుగుతుండటంతో కాకతీయ కాలువ అని పేరు పెట్టారు. ఆదిలాబాద్ జిల్లాలో సరస్వతి ఆలయం ఉండటంతో ఆ జిల్లాకు నీరందించే కాలువకు సరస్వతి కాలువ అని నామకరణం చేశారు. నిజామాబాద్ జిల్లాలో పంటలు అధికంగా పండుతుండటంతో ఆ కాలువకు నీరందించే కాలువకు లక్ష్మి కాలువ అని నామకరణం చేశారు.


సాగుతున్న ప్రాజెక్టు పనులు (ఫైల్)

1970 నుంచి నీటి విడుదల

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి మొదటిసారిగా 1970లో నీరు విడుదల చేశారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు కాకతీయ కాలువ నిర్మాణం చేపట్టారు. మొదట డి-29 వరకు కాకతీయ కాలువ నిర్మాణం పూర్తయింది. దీంతో జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి, మల్లాపూర్ వరకు సాగునీరు అందింది. ఆ తర్వాత 1972లో జగిత్యాల, ధర్మపురి, వెల్గటూర్ తదితర ప్రాంతాలకు నీరందగా, 1974లో గొల్లపల్లి, ధర్మారం ప్రాంతాలకు సాగు నీటిని సరఫరా చేశారు. డి-5 నుంచి డి-83 ఎ వరకు పూర్తి కావడంతో జగిత్యాల జిల్లాలో లక్షా 18 వేల ఎకరాలకు నీరందించాలని నిర్ణయించి విడతలవారిగా నీటిని విడుదల చేశారు. డి-83 కాలువ కూడా 1977లో పూర్తి కాగా పెద్దపల్లి జిల్లా పరిధిలోకి వచ్చే సుల్తానాబాద్‌కు నీటిని విడుదల చేశారు. డి-88, డి-89, డి-91, డి-92, డి-93 కాలువలు కూడా పూర్తి కావడంతో పెద్దపల్లి, మంథని ప్రాంతాలకు సాగునీటిని అందించారు. 1981లో దిగువ మానేరు కింద హుజురాబాద్ ప్రాంతానికి డీడబ్ల్యూఎం కాలువ ద్వారా నీరు అందగా, 1986లో వరంగల్ జిల్లాకు నీరందించారు.

రూపాయి కూలీకి పొద్దంతా పని చేశాం

● తాటికొండ నర్సయ్య, జగిత్యాల



నేను 2వ తరగతి చదువుతున్నప్పుడే శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. మా నాన్న చిన్నయ్య బంగారం పని చేస్తుండేవాడు. మేము ఐదుగురం అన్నదమ్ములం. ఇద్దరు అక్కాచెల్లెళ్లం. అమ్మ, నాన్నతో కలిపితే 9 మందిమి. పూట గడవడమే కష్టంగా ఉండేది. అమ్మ కాలువ నిర్మాణ పనులకు వెళ్తుండేది. నాకు 15 ఏళ్ల వయస్సు అప్పుడు. నేను కూడా కాలువ పనులకు వెళ్లేవాడిని. పొద్దున 8 గంటలకు పోతే సాయంత్రం 5 గంటల వరకు పని చేసేటోళ్లం. రోజుకు రూపాయి చొప్పున కూలీ ఇచ్చేవాళ్లు. అప్పుడు ఇంత సౌకర్యం లేదు. కంక బొంగులతో పరాంచె కడితే కూలీపని చేసేటోళ్లం. సిమెంట్ ఎత్తుకుని పైదాకా ఎక్కేవాళ్లం. అప్పుడు తిండి కూడా సక్రమంగా దొరికేది కాదు. మక్క గట్కా తినేటోళ్లం. ఐదేళ్లకు పైగానే అందులో పని చేసినా. పైసలు సక్రమంగా వచ్చేటివి కాదు. మేము పని చేసినప్పుడు 30 పైసలకు సబ్బు దొరికేది. రూ.50 పెడితే తులం బంగారం వచ్చేది. నాకు ఇప్పటికీ గుర్తు మా అన్న పెళ్లి కోసం నిర్మల్‌కు పోయి బంగారం తెచ్చినం. అప్పుడు భూములకు నీళ్లెక్కడివి. అన్నీ బీళ్లుగానే ఉండేవి.


ప్రాజెక్ట్ నిర్మాణ పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)


ప్రాజెక్ట్ నిర్మాణ పనులు (ఫైల్)


మట్టి విగ్రహాలను విద్యార్థులతో కలిసి తయారు చేస్తున్న అనురాధ

మట్టి గణపతి...మహాగణపతి...

● పీవోపీ విగ్రహాలతో పర్యావరణానికి హాని

హుజూరాబాద్ టౌన్: మట్టి గణపతి మహాగణపతి.. మట్టితో చేసిన విగ్రహాలే పర్యావరణానికి మేలు చేస్తాయి. ఈ నెల 25న రాబోయే వినాయక చవితి కోసం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను కాకుండా మట్టితో చేసిన వినాయక విగ్రహాలనే పూజించాలంటూ ఇప్పటికే పలు ప్రభుత్వం, పలు స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పిస్తున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగుల విగ్రహాలను నీటి కాలువలు, చెరువుల్లో వందల, వేల సంఖ్యల్లో నిమజ్జనం చేస్తున్నారు. ఈ విగ్రహాల తయారీలో వాడే మాలిబ్డినం, కర్బనం, సల్ఫర్, జిప్సం, పాస్ఫరస్, మెగ్నీషియం సల్ఫేట్ వంటి రసాయనాలు నీటిలో చేరడంతో నీటిలో ఆమ్లత్వం, భార లోహాల సాంద్రత పెరిగి జలచరాల ప్రాణాలు హరిస్తున్నాయి. భూగర్భ జలాల రీచార్జీని అడ్డుకుంటున్నాయి. నీటి కాలుష్యం భూగర్భ జలాలను కూడా కలుషితం చేస్తున్నాయి.

పీవోపీ వినాయకులతో కలిగే అనర్థాలు:

- పర్యావరణానికి హాని చేస్తాయి.
- నీటిలో కరగవు
- రసాయన రంగులు మాత్రం కరిగి నీటిని కలుషితం చేస్తున్నాయి.
- భూమిలోనికి నీటిని చెరనివ్వవు
- చెరువులు, కాలువల్లో ప్రవాహానికి అడ్డుపడి మేట వేస్తాయి
- జలచరాల మరణానికి కారణం అవుతాయి
- అనారోగ్య సమస్యలు కలుగుతాయి

మట్టి వినాయకులతో లాభాలు:

- పర్యావరణానికి మేలు చేస్తాయి
- నీటిలో సులభంగా కరిగిపోతాయి. సహజమైన రంగులు నీటిలో కరిగి ఎలాంటి హానీ చేయవు... ఎరువుగా పని చేస్తాయి.
- భూగర్భ జలాలు కలుషితం కావు. భూమిలోనికి నీరు చేరనిస్తాయి

మట్టి విగ్రహాలనే పూజించాలి

● అనురాధ, గ్రీన్ కోర్ టీచర్



వినాయకచవితి పండుగకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసి రసాయన రంగులు అద్దిన పెద్దపెద్ద వినాయకులను మనం కొని తెచ్చి కాలువలు, చెరువుల్లో నిమజ్జనం చేయడంతో జల కాలుష్యం పెరిగి తీవ్ర నష్టం జరుగుతుంది. బంక మట్టితో తయారు చేసిన వినాయకులను పూజించి నిమజ్జనం చేసి జలకాలుష్యాన్ని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి. నేను పది సంవత్సరాలుగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నాను.

బీర్‌పూర్ టూ నాగ్‌పూర్

గొర్రెల పంపిణీలో గోల్‌మాల్



రేకులపల్లి క్రాస్‌రోడ్డు వద్ద డీసీఎంలో ఎక్కిస్తున్న గొర్రెలు

బీర్‌పూర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల, కుర్మల కోసం పంపిణీ చేస్తున్న సబ్సిడీ గొర్రెలు పక్కదారి పడుతున్నాయి. మండలాల్లో ఎంపికైన లబ్ధిదారులకు ఆయా రాష్ట్రాలలో కొనుగోలు చేసి అందిస్తున్నామని చెబుతున్నా అధికారులు కేవలం కాగితాలకే పరిమితం చేస్తున్నారు. సొంత మండలంలో కొనుగోలు చేసి నాగ్‌పూర్ ప్రాంతాలకు తరలించి అవే గొర్రెలను కొనుగోలు చేసి తెచ్చినట్లుగా లబ్ధిదారులకు అంటగడుతున్నారు. ఆదివారం మండలంలోని రేకులపల్లి క్రాస్‌రోడ్డు వద్ద వర్షం కురుస్తుండగా రెండు డీసీఎం ట్రాలీల్లో గొర్రెలను ఎక్కిస్తూ ఆంధ్రజ్యోతికి చిక్కారు. ఈ గొర్రెలను ఎక్కడికి తరలిస్తున్నారని సదరు వ్యక్తులను ప్రశ్నించగా పొంతనలేని సమాధానం చెప్పారు.

కేసీఆర్ కిట్లు ఇంటికి తరలింపు



ఇంటి ముందు కేసీఆర్ కిట్లు

సిరిసిల్ల టౌన్: సిరిసిల్ల పట్టణంలో కేసీఆర్ కిట్ల తరలింపుపై ఒక్కసారిగా కలకలం రేగింది. సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య విధాన పరిషత్‌కు కేసీఆర్ కిట్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేయడానికి స్టోర్‌రూం ఏర్పాటుచేశారు. స్టోర్‌రూం నుంచి ఆదివారం ఐదు కేసీఆర్ కిట్లను ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై తీసుకొని వెళ్తుండగా దారి మళ్లుతున్నాయని ప్రచారం అందుకుంది. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఇద్దరు వ్యక్తులు కేసీఆర్ కిట్లను సర్దార్‌నగర్‌లోని ఓ ఇంట్లోకి తీసుకెళ్లడంతో స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న పాత్రికేయులు సంఘటన స్థలానికి చేరుకొని ఫొటోలు తీయడంతో కేసీఆర్ కిట్లను తరలించిన వ్యక్తులు కంగారు పడ్డారు. చందుర్తి మండలం పీఎస్‌లో ఫార్మసిస్టుగా పనిచేస్తున్నానని కేసీఆర్ కిట్లను పీఎస్‌కు తీసుకెళ్లున్నామని మామిడాల సుదర్శన్ వివరణ ఇవ్వడానికి ప్రయత్నించాడు. పీఎస్‌కు తరలించకుండా ఇంటికి ఎందుకు తీసుకొచ్చావని పాత్రికేయులు ప్రశ్నించగా డాక్టర్ సంధ్య ఈ రోజు తీసుకొని ఉదయం పీఎస్‌కు తీసుకెళ్లి ప్రసూతి అయిన మహిళలకు ఇవ్వమన్నారని పేర్కొన్నారు. దీనిపై కేసీఆర్ కిట్ల జిల్లా ఇన్‌చార్జి కార్తిక్ సెల్‌కు ఫోన్ చేయగా తాను శనివారం హైదరాబాద్‌కు వచ్చానని, సోమవారం ఉదయం కేసీఆర్ కిట్లను ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. తన సబార్డినేటర్‌కు ఇవ్వమని చెప్పినట్లు తెలిపారు. ఐదు కేసీఆర్ కిట్ల పంపిణీ రిజిస్టర్‌ను చూపించమనగా సబార్డినేటర్ అందుబాటులో లేడని సోమవారం అందజేస్తామన్నారు. అర గంట కింద కేసీఆర్ కిట్లును చందుర్తి ఫార్మసిస్టు సుదర్శన్‌కు ఇచ్చిన సబార్డినేటర్ అందుబాటులో లేడని చెప్పడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రి పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకం ప్రారంభించిన కేసీఆర్ కిట్లు పక్కదారి పట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతీ కిట్టు ఆన్‌లైన్‌లో నమోదవుతుంది

- కార్తిక్ కేసీఆర్ కిట్ల జిల్లా ఇన్‌చార్జి

ప్రసూతైనవారికి కేసీఆర్ కిట్లను అందజేస్తున్నాం. ప్రతీ కిట్టు ఆధార్‌కార్డుతో ఆన్‌లైన్‌లో నమోదవుతుంది. చందుర్తి పీఎస్ పరిధిలో ప్రస్సూతి అయిన ఐదుగురు మహిళలకు కేసీఆర్ కిట్లను సోమవారం ఉదయం ఇవ్వనున్నామని చెప్పడంతో ఫార్మసిస్టు సుదర్శన్‌కు అందించాం. కేసీఆర్ కిట్ల పంపిణీపై అనుమానాలు అవసరం లేదు.

మట్టి విగ్రహాలనే పూజిద్దాం..

● పర్యావరణం... మా పథం అంటున్న స్నేహాలయ యువకులు



మట్టి వినాయకున్ని ప్రతిష్టాపించిన నిర్వాహకులను అభినందిస్తున్న స్నేహాలయ సభ్యులు



మెట్‌పల్లిలో పోస్టర్ల ద్వారా ప్రచారం

మెట్‌పల్లి: పర్యావరణ పరిరక్షణే.. మాపథమంటూ మెట్‌పల్లిలో స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నారు. మట్టి విగ్రహాలనే పూజిద్దామని... పర్యావరణం రక్షిద్దామంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేస్తున్న విగ్రహాలతో పర్యావరణానికి హాని కలుగుతోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మెట్‌పల్లిలో స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పూజించాలని కోరుతూ ప్రతి సంవత్సరం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలను ప్రతిష్టాపించాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించడం, పోస్టర్లను విడుదల చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అదే విధంగా మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తున్నారు. మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టాపించే వారిని ప్రోత్సహిస్తున్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని స్నేహాలయ సభ్యులు కోరుతున్నారు.

కాలుష్యాన్ని నివారించాలి..

- కోట కిరణ్‌కుమార్, స్నేహాలయ అధ్యక్షుడు, మెట్‌పల్లి



పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోంది. వినాయక విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేయడం, వాటిని కాలువలు, చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమవుతోంది. దీన్ని నివారించాలి.

ఓడీఎఫ్ నగరంగా రామగుండం

కోల్‌సిటీ : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌ను బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరం(ఓడీఎఫ్)గా ప్రకటించారు. ఈ మేరకు మున్సిపల్ కార్పొరేషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. స్వచ్ఛ భారత్‌లో భాగంగా రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణాలుగా తీర్చిదిద్దాలని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలతో కార్పొరేషన్ యంత్రాంగం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా కార్పొరేషన్ పరిధిలో బహిరంగ మలవిసర్జన జరుగుతున్న ప్రాంతాలపై దృష్టి పెట్టింది. శివారు గ్రామాలు, రోజువారీ, వలస కూలీలు నివసిస్తున్న ప్రాంతాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని సంకల్పించారు. కార్పొరేషన్ పరిధిలో 4,529 వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించారు. వీటితో పాటు నేరుగా డ్రైన్‌లపై ఉన్న మరుగుదొడ్ల స్థానంలో ఇన్‌శానిటరీ మరుగుదొడ్లను నిర్మించారు. కార్పొరేషన్ పరిధిలో అత్యధికంగా రామగుండం పట్టణంతో పాటు పీకే రామయ్యకాలనీ, ఇందిరానగర్, మల్కాపురం వంటి ప్రాంతాల్లో ఎక్కువ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం జరిపారు. సింగరేణి కాలనీలైన యైటింక్లయిన్ 39, 40 డివిజన్లు, ఎన్‌టీపీసీ ప్రాంతాలైన 47, 48 డివిజన్లలో దరఖాస్తులు రాలేదు. సింగరేణి కార్మికులు అత్యధికంగా నివాసముండే ప్రాంతాల్లో ఇప్పటికే మరుగుదొడ్ల వ్యవస్థ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఉండడంతో కొత్త నిర్మాణాల అవసరం పడలేదు. ఒక్కో మరుగుదొడ్డికి రూ. 12వేలు బిల్లులు చెల్లించారు.

కాంట్రాక్టర్లకు టార్గెట్‌తో నెరవేసిన లక్ష్యం

రామగుండం కార్పొరేషన్‌ను ఓడీఎఫ్‌గా ప్రకటించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో యంత్రాంగం పూర్తిస్థాయిలో రంగంలోకి దిగింది. లబ్ధిదారులు నిర్మించుకునేందుకు ఆసక్తి ప్రదర్శించక పోవడం, గతంలో కొందరు వ్యక్తులు నిర్మాణాలు జరిపినా వాటిని మధ్యలోనే నిలిపివేయడం కార్పొరేషన్‌కు తలనొప్పిగా మారింది. ఈ పరిస్థితుల్లో మున్సిపల్ కాంట్రాక్టర్లకు టార్గెట్లు పెట్టారు. ముఖ్యమైన కాంట్రాక్టర్లకు ఒక్కొక్కరికి 20 నుంచి 40వరకు మరుగుదొడ్ల బాధ్యతలు అప్పగించారు.రాత్రి, పగలు కాంట్రాక్టర్లు పనులు చేసి నిర్మాణాలను పూర్తి చేశారు. దీంతో కార్పొరేషన్ లక్ష్యాన్ని సాధించింది. దీనికి తోడు కేశోరాం సంస్థ సబ్సిడీ ధరపై సిమెంట్ అందజేయగా యంగ్ ఇండియా అనే స్వచ్ఛంద సంస్థ 150 వ్యక్తిగత మరుగుదొడ్లకు వినియోగించే బేసిన్లను అందజేసింది. ప్రభుత్వం కూడా ఉచితంగా ఇసుకను అందించింది.



ఇతర రాష్ట్రాల కూలీలు నివసించే ఒరియా కాలనీ

కార్మిక ప్రాంతాల్లో సామూహిక మరుగుదొడ్లు

వలస కూలీలు, కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం జరుపుతున్నారు. కార్పొరేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో ఇప్పటికే 18 సామూహిక మరుగుదొడ్ల ఉన్నాయి. వీటితో మరో నాలుగు సామూహిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. ఇప్పటికే 34వ డివిజన్ పరిధిలోని ఒరియా కాలనీలో ఈ నిర్మాణం పూర్తయ్యింది. 4వ డివిజన్ పరిధిలోని మసీదు ఏరియా, లేబర్ కాలనీల్లో నిర్మిస్తున్నారు. అదే విధంగా 2వ డివిజన్ పరిధిలోని పోచమ్మ టెంపుల్ ఏరియాలో నిర్మాణం జరుగుతుంది.

స్వచ్ఛ్ సర్వేక్షణ్ సర్వేలో ఓడీఎఫ్ కీలకం

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛ్ సర్వేక్షణ్ సర్వేలో బహిరంగ మలమూత్ర విసర్జన రహిత ప్రాంతం(ఓడీఎఫ్) కీలకం. ఈ సర్వేలో 2000మార్కులకు గాను ఓడీఎఫ్‌కే 600మార్కులు ఉంటాయి. రామగుండం కార్పొరేషన్ గతంలో 22శాతం కూడా ఓడీఎఫ్ లక్ష్యాన్ని చేరుకోక పోవడంతో మార్కులు తగ్గి ర్యాంకింగ్ పడిపోయింది. ఈ సారి ర్యాంకింగ్ పెరిగే అవకాశం ఉంది.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు మరిన్ని దరఖాస్తులు..

కార్పొరేషన్‌ను ఓడీఎఫ్‌గా ప్రకటించినా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి వివిధ డివిజన్ల నుంచి దరఖాస్తులు వస్తున్నట్టు తెలుస్తున్నది. ముఖ్యంగా కార్పొరేషన్ శివారు ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి దరఖాస్తులు వస్తున్నట్టు తెలుస్తున్నది. చాలా వరకు దరఖాస్తులు కార్పొరేటర్ల వద్దే ఉన్నాయి.

అలాగే నాలాలకు నేరుగా డ్రైనేజీ వదిలిన నివాసాలకు ఇప్పటికే చాలా వరకు నోటీసులు ఇచ్చారు. సెప్టిక్ ట్యాంకు నిర్మించుకోవాలని నోటీసులు ఇచ్చినా ఇంకా కొన్ని ప్రాంతాల్లో సెప్టిక్ ట్యాంకుల నిర్మాణం జరుగలేదు. వీటిపై కార్పొరేషన్ దృష్టి పెట్టింది.

క్యూసీఐ పరిశీలన తరువాతే ధ్రువీకరణ

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌ను ఓడీఎఫ్‌గా ప్రకటించినా క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా(క్యూసీఐ) ధ్రువీకరణే అంతిమం కానున్నది. త్వరలోన క్యూసీఐ బృందం పర్యటివచనుంది.

విజయవంతమైన 2వ వారం



- మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
- కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
- అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
- కాప్రా 10.30,1.25,7.25,10.30
- దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
- ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
- ఎ/సి - చింతల్ 11.15,6.15
- PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
- PVR 10.20,1.30,4.40,7.50,11.00
- PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
- PVR ఎ/సి - 10.20,1.30,7.50,11.00
- PVR 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
- INOX 11.15,1.00,4.10,7.25,10.40
- INOX 10.50,12.55,4.00,7.05,10.10
- Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
- Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
- Cinépolis 11.10,1.50,4.30,7.15,10.25
- Cinépolis 10.10,1.15,4.20,7.25,10.30
- Cinépolis 10.40,1.40,4.20,7.40,10.30
- TIVOLI ఎ/సి - 1.20,7.00,10.15
- Cine Planet కొంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
- 11.30,2.30,8.00,11.00
- ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
- MULTIPLEX 11.00,4.30,7.30,10.00
- ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
- GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- - వరంగల్ 12.45,3.55,7.05,10.15
- ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

శాంతి 70 - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ ఇస్నోమ్మియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00

సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



- PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- INOX ఎం.పి మాల్ - కాచిగూడ
- Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
- Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్
- Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
- Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
- TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
- Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
- ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
- ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
- MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి చింతల్
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- INDRA స్వప్నమాల్ ఎ/సి - బీదర్

మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00	సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20	సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40	సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45	టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20	సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50	ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30	బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM	ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM	బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM	ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00	మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM	ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20	సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM	ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
		ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15 | **శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర** 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య

70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం



సంధ్య

35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45
PVR మాదాపూర్ - 1.40,10.40
PVR బంజారాహిల్స్ - 10.50,4.10
PVR పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30
PVR 11.05,4.20,7.30,10.45
INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15
INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30
Cinemas అమీర్‌పేట్ - 4.20,10.20
Cinemas శామీర్‌పేట్ - 10.20PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
Cinépolis ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
Cinépolis అత్తాపూర్ 10.20,4.20,7.15
ASIAN ఎ/సి - 10.50,4.30,10.20
ASIAN 10.50,4.30,7.30
ASIAN RADHIKA కాప్రా - 10.50,4.25,10.20
ASIAN 10.40,1.40,7.40,10.30
Cine Planet 10.35,4.25,7.10
ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
MULTIPLEX 11.00,2.00,10.20
ASIAN హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
- వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
సినీటౌన్ - మియాపూర్ 11.15,6.15 PM
శివ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 PM
షా - హెచ్ఎంటి చింతల్ 2.15,9.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్ 11.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
Cinemax AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
Cinemax SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis ATTAPUR అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN CINE ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కొంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX KVK ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
S2 వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
Cinemax AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis ATTAPUR - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN CINE - ఉప్పల్ 1.45,7.45
T ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారాహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX KVK - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

పోతారం చెరువును ఎల్లంపల్లి నీటితో నింపాలి

అఖిలపక్షం ఆధ్వర్యంలో మహాపాదయాత్ర ప్రారంభం

కొడిమ్యాల: ఎల్లంపెల్లి నీటితో మండలంలోని పోతారం చెరువును నింపాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, చొప్పదండి నియోజక వర్గ ఇన్‌చార్జ్ మేడిపెల్లి సత్యం అన్నారు. ఆదివారం కొడిమ్యాల మండలంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో మహాపాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని చెరువులను ఎల్లంపెల్లి నీటితో నింపాలని కోరారు. ఏడాది కాలంగా తాము ఎన్ని ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.


పాదయాత్ర చేస్తున్న అఖిల పక్షం నాయకులు రైతులు

కొడిమ్యాల మల్యాల మండలాల ప్రజల తాగు,సాగునీటి ఇబ్బందులను తీర్చకుంటే వచ్చే వర్షాకాల సమావేశాల్లో అసెంబ్లీని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అంతక ముందు జిల్లా టీడీపీ అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు మాట్లాడుతూ ఎల్లంపెల్లి నీటితో ముందుగా కొడిమ్యాల మండలంలోని పోతారం చెరువును నింపాలని ఉన్నా అధికారులు, నాయకులు పట్టించుకోవటం లేదన్నారు. పోతారం చెరువును నింపి సూరంపేట చెరువులోకి నీటిని తరలించాలన్నారు. చొప్పదండి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ లింగంపెల్లి శంకర్ మాట్లాడుతూ ఎల్లంపెల్లి నీటితో చొప్పదండి నియోజక వర్గంలోని 46 చెరువులు నింపటమే లక్ష్యం కాగా ఈ నీటిని సిద్దిపేటకు తీసుక పోవటమెందుకు అని ప్రశ్నిం చారు. నియోజకవర్గానికి లక్ష ఎకరాల భూమికి సాగు నీటిని అందిస్తామని ఇచ్చి న హామీని నెరవేర్చలేదన్నారు. పోతారం చెరువును ఎల్లంపెల్లి నీటితో నింపటానికి కోనాపూర్ గ్రామస్తులు కోర్టుకు వెళ్లారని కుంటి సాకులు చెప్పుతున్నారని కొడిమ్యాల గ్రామ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కోనాపూర్ గ్రామస్తులు చెరువులో నీటిని నింపటానికి వ్యతిరేకం కాదన్నారు. అంతక ముందు అఖిల పక్షం నాయకులు వివిధ గ్రామాల రైతులు పోతారం చెరువును పరిశీలించారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న మహా పాదయాత్రకు కొడిమ్యాల మల్యాల మండలాల రైతులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ మహాపాదయాత్రలో అఖిల పక్షం నాయకులు మాజీ ఎమ్మెల్యే సుద్దాల దేవయ్య, అనుమండ్ల రఘు, మల్లిఖార్జున్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కొత్తూరి స్వామి, గుర్రం నర్సాగౌడ్, గజ్జెల కర్ణాచారి, బూస గంగాధర్, సామల లక్ష్మన్, రాజేశం, రేకులపెల్లి రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దెవెందర్, గడ్డం జీవన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మ్యాకల మల్లేశం, మల్లారెడ్డి, పోలు శ్రీనివాస్, మహేష్, చంద్రశేఖర్, నారాయణ, దిలీప్, పాలకుర్తి శ్రీనివా స్, గంగాధర్, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

● కొండగట్టులో భక్తుల రద్దీ



క్యూలో భక్తులు

మల్యాల: శ్రావణమాసం చివరిరోజుతో పాటు వారంతపు సెలవు నేపథ్యంలో ఆదివారం కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానం భక్తులతో రద్దీగా మారింది. వేలాదిగా తరలి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

● తిరుమలలో చీఫ్ విప్ కొప్పుల



వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ కుటుంబ సభ్యులు

ధర్మపురి: తిరుపతి వేంకటేశ్వర స్వామివారిని ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ కుటుంబ సభ్యులు ఆదివారం దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయంలో పూజలు జరిపి మొక్కులు చెల్లించుకున్నారు. చీఫ్ విప్ కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ తెలం గాణ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, వర్షాలు విస్తారంగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కాణిపాకం గణపతి, తిరుపతి వేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో బంగారు తెలంగాణ సాధించి, అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని కోరుకున్నట్లు వివరించారు.

వైభవం.. ఆలయ వార్షికోత్సవం

- శ్రీలోకమాత పోచమ్మతల్లి ఆలయంలో మహిళల కుంకుమ పూజ
- ప్రత్యేక పూజలు నిర్వహించిన సినీనటి కవిత
- వేడుకల్లో పాల్గొన్న నిర్మాత రమేష్‌రాజా



సినీనటి కవిత పూజలు





కుంకుమ పూజ చేస్తున్న భక్తురాలు

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని పురాణి పేటలో ఉన్న శ్రీలోకమాత పోచమ్మతల్లి దేవాలయంలో ఆదివారం 55వ వార్షికోత్సవాన్ని పాలక మండలి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. మూడోరోజు వేడుకల్లో భాగంగా సామూహిక కుంకు మార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని 500కుపైగా మహిళలు కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ సినీనటీ కవిత, ప్రముఖ సినీ నిర్మాత రమేష్‌రాజా వేడుకలకు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సినీ నటి కవితకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో సినీనటీ కవిత, నిర్మాత రమేష్‌రాజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కవితను సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. మహిళా భక్తులు కవితకు వాయినాలు అందజేశారు. ప్రముఖ వేదపండితుడు తిగుళ్ల విశ్వశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేపట్టగా పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గాజుల రాజేందర్, నాగమళ్ల మనోహర్, గాజోజీ గోపాలచారి, రేపల్లె హరికృష్ణ, సంగణి విద్యాసాగర్, గాజోజీ రాఘవచారి, అయిలా చంద్రప్రకాశ్, జనగామ గంగాధర్, ములస్తం మల్లిఖార్జున్, మగ్గిడి గంగాధర్, తుమ్మనపల్లి సుగుణాకర్, లింగ శ్రీనివాస్, అంగడి మఠం సదాశివ్, ములస్తం చిన్న శంకరయ్య, మేడిశెట్టి లక్ష్మి నారాయణ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



కుంకుమపూజలు నిర్వహిస్తున్న మహిళలు



అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న పాలకమండలి సభ్యులు



మహిళల కుంకుమ పూజలు

● కోటిలింగాలలో పూజలు



మార్కండేయ ఆలయంలో పూజలు

వెల్గటూర్: మండలంలోని కోటిలింగాల కోటేశ్వరస్వామి ఆలయం, వెల్గటూర్ భక్త మార్కండేయ ఆలయాల్లో ఆదివారం మాసశివరాత్రి పూజలు వైభవంగా నిర్వహించారు. శివుడికి ఇష్టమైన మాస శివ రాత్రి రోజు శివున్ని పూజిస్తే విశేష ఫలితం వస్తుందని భక్తుల నమ్మకం. మార్కండేయ ఆలయంలో శివ ఏక నామ జపాన్ని జపించారు.అనంతరం బుసర్తి గంగారాం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కోటేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ నారాయణ రావు, మార్కండేయ ఆలయ కమిటీ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

● భగవన్నామ సంకీర్తనతోనే ప్రశాంతత



సామూహిక సంకీర్తన చేస్తున్న భక్తులు

మెట్‌పల్లి: భగవన్నామ సంకీర్తనతోనే ప్రశాంతత సాధ్యమవుతుందని మెట్‌పల్లి శివరామకృష్ణ సంకీర్తన మండలి గౌరవ అధ్యక్షుడు ఎలిగేటి నారాయణ, అధ్యక్షుడు పోతు లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న శ్రావణ మాసోత్సవాల సందర్భంగా జరుగుతున్న సత్సంగ్ సంకీర్తన ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. భక్తులు, గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్రి భాస్కర్, బేతు భాస్కర్, గంగుల లక్ష్మణ్, జనార్ధన్, గంగాదర్, శ్రీనివాస్, రాములు, అరుంధతి, తారాబాయి తదితరులు పాల్గొన్నారు.